ప్రో॥ యేనుముల చిరంజీవి
8985919087
8096949006
9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
ఆసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కీ పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో అడుగిడిన నేపధ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగు దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం తెలుగు దినపత్రిక
జనరల్ మేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:250 సోమవారం 3-11-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## సీఎం చంద్రబాబు దంపతులకు
# లండన్ లో ఘనస్వాగతం

- వ్యక్తిగత పర్యటనలో భాగంగా లండన్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఐఓడి సంస్థ నుంచి రెండు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోనున్న నారా భువనేశ్వరి
- సోమవారం వివిధ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు



అమరావతి, నవంబర్ 2: లక్ష్యం న్యూస్
వ్యక్తిగత పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... సతీమణి భువనేశ్వరితో కలిసి ఆదివారం లండన్ చేరుకున్నారు. విమానాశ్రయంలో లండన్ తెలుగు కుటుంబాలు సీఎం చంద్రబాబు దంపతులకు ఘన స్వాగతం పలికాయి. తమకు స్వాగతం పలకడానికి వచ్చిన వారిని చంద్రబాబు దంపతులు ఆత్మీయంగా పలకరించారు. ఈ నెల 4వ తేదీన ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ నారా భువనేశ్వరికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ రెండు అవార్డులు అందించనుంది. డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు అందించనుంది. అలాగే, హెరిటేజ్ ఫుడ్స్ కు ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో లభించిన గోల్డెన్ పీకాక్ అవార్డును భువనేశ్వరి అదే వేదికపై అందుకోనున్నారు. విశిష్ట వ్యక్తిగా పేర్కొంటూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నారా భువనేశ్వరిని డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు 2025కు ఎంపిక చేసింది. ప్రజాసేవ, సామాజిక ప్రభావం అంశాల్లో కీలకంగా పని చేసినందుకు గానూ ఈ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును సంస్థ ఆమెకు అందించనుంది. ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సులో హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ హోదాలోనూ భువనేశ్వరి గోల్డెన్ పీకాక్ అవార్డు అందుకోనున్నారు. ఎఫ్ఎంసీజీ విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్ కు జాతీయ స్థాయిలో ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డుకు ఐఓడీ ఎంపిక చేసింది.

**పారిశ్రామిక వేత్తలతో సీఎం భేటీలు**

ఇక సీఎం చంద్రబాబు లండన్ లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరుగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించనున్నారు. దీనికి సంబంధించి సోమవారం వివిధ పరిశ్రమలు, సంస్థలకు చెందిన ప్రతినిధులను కలవనున్నారు. అక్టోపస్ ఎనర్జీ గ్రూప్ డైరెక్టర్ క్రిస్ ఫ్రిట్జ్ గెరాల్డ్, హిందూజాకు చెందిన వివిధ సంస్థల ఛైర్మన్లు అశోక్ హిందూజా, ప్రకాష్ హిందూజా, షోమ్ హిందూజాలతో సీఎం భేటీ కానున్నారు. ఇక రోల్స్ రాయిస్ గ్రూప్ చీఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫీసర్ నిక్కీ-గ్రాడీ స్మిత్, శ్రామ్ అండ్ మ్రామ్ సంస్థ ఛైర్మన్ శైలేష్ హీరానందాని, శ్యామ్ కో హోల్డింగ్స్ ఛైర్మన్ సంపత్ కుమార్, ఆ సంస్థ సీఈఓ, డైరెక్టర్లు వైద్యనాధన్, అశ్వినీ సంపత్ కుమార్ లతో పాటు కొసరాజు గిరిబాబు వంటి వారితో సీఎం వరుస సమావేశాల్లో



పాల్గొనున్నారు. మరోవైపు వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు ముగిసిన తర్వాత వివిధ పారిశ్రామిక వేత్తలతో సీఐఐ నేతృత్వంలో జరగనున్న రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బ్రిటిష్ హెల్త్ టెక్ ఇండస్ట్రీ, ఏఐ పాలసీ ల్యాబ్, అరూప్, ఏథెనియన్ టెక్, ఫిడో టెక్, పీజీ పేపర్ కంపెనీ, నేషనల్ గ్రాఫెనీ ఇన్సిటిట్యూట్, వార్విక్ మాన్యుఫాక్చరింగ్ వంటి సంస్థలకు చెందిన ప్రతినిధులు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొననున్నారు. అలాగే లండన్ లోని ఇండియన్ హైకమిషనర్ దొరైస్వామితో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఏయే రంగాల్లో ఏయే రకాల పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయనే అంశాన్ని దొరైస్వామితో జరపనున్న భేటీలో ముఖ్యమంత్రి వివరించనున్నారు.

## ఈ చారిత్రక గెలుపు
# భవిష్యత్ క్రీడాకారులకు స్ఫూర్తి

**లక్ష్యం న్యూస్**ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచకప్ 2025 ఫైనల్స్‌లో అద్భుత విజయం సాధించిన భారత జట్టుకు ప్రధాని మోదీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఫైనల్‌లో భారత క్రీడాకారిణుల ప్రదర్శన అత్యుత్తమ నైపుణ్యం, గొప్ప ఆత్మవిశ్వాసంతో నిండి ఉందని ప్రధాని కొనియాడారు. ఈ చారిత్రక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, "టోర్నమెంట్ ఆద్యంతం మన జట్టు అసాధారణమైన టీమ్‌వర్క్, పట్టుదలను ప్రదర్శించింది. మన క్రీడాకారిణులకు నా అభినందనలు" అని పేర్కొన్నారు. భారత మహిళల జట్టు కనబరిచిన స్ఫూర్తిని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ గెలుపు కేవలం ఒక ట్రోఫీ మాత్రమే కాదని, దేశంలోని భవిష్యత్ ఛాంపియన్లకు గొప్ప ప్రేరణగా నిలుస్తుందని ప్రధాని



మోదీ అభిప్రాయపడ్డారు. "ఈ చారిత్రక విజయం, క్రీడలను కెరీర్‌గా ఎంచుకోవడానికి యువతను మరింత ప్రోత్సహిస్తుంది" అని ఆయన అన్నారు. భారత జట్టు సాధించిన ఈ అద్భుతమైన విజయం దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాల వెన్నంటే ప్రభుత్వం...
# మీ కోసం మేమున్నాం

- బాధిత కుటుంబాలకు ధైర్యం నింపిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కేంద్ర- రాష్ట్ర మంత్రులు
- టెక్కలి నియోజకవర్గంలో మృతుల కుటుంబాలకు రూ. 15 లక్షల చొప్పున చెక్కుల అందజేత
- పలాస ఆసుపత్రిలో క్షతగాత్రులకు రూ. 3 లక్షల ఆర్థిక సాయం పంపిణీ
- సమగ్ర విచారణకు ప్రభుత్వం సిద్ధం, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు- మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి/శ్రీకాకుళం, నవంబర్ 2:లక్ష్యం న్యూస్**
"మేమున్నాం.. మీకేం కాదని" అని భరోసా ఇచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గ్రిల్స్ విరిగిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలను పరామర్శించిన కేంద్ర%-%రాష్ట్ర మంత్రులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ధృవీకరించారు. ఆదివారం నాడు మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి బాధితుల నివాసాలకు వెళ్లి వారి దుఃఖంలో భాగమయ్యారు. కష్ట సమయంలో ప్రభుత్వం తన బాధ్యతను పూర్తి చేస్తున్నదని, ప్రతి కుటుంబం వెన్నంటే నిలబడతామని హామీ ఇచ్చారు.

**తక్షణ సహాయం అందించిన ప్రభుత్వం**

మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 15 లక్షల చెక్కులను మంత్రులు స్వయంగా అందజేశారు. టెక్కలి నియోజకవర్గానికి చెందిన ముగ్గురు బాధిత కుటుంబాలకు చెక్కులు అందించారు. పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు రూ. 3 లక్షలు చొప్పున ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. ఈ ఘటనలో అనుకోని రద్దీ, ఆలయ నిర్వాహకుల తగిన



ఏర్పాట్ల లోపం కారణమై ప్రమాదం సంభవించినట్లు అధికారులు వివరించారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రైవేటు ఆలయం కావడంతో నిర్లక్ష్యం చోటుచేసుకుని ఉండొచ్చని, అయినప్పటికీ ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని సమగ్ర విచారణ చేపడుతుందని స్పష్టం చేశారు. "ఈ దుర్ఘటనను రాజకీయాలకు అన్వయించడం సరికాదు. మానవ తప్పిదం కనిపించకపోయినా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది" అని మంత్రి అన్నారు. "బాధితుల్లో ఎక్కువ మంది మహిళలు ఉండటం ఎంతో బాధాకరం. వారు ఎదుర్కొంటున్న పరిస్థితి మాటల్లో చెప్పలేనిది. కానీ ప్రభుత్వం మీ వెన్నంటే ఉంది. మీ కుటుంబాల పునరావాసం, అవసరమైన సహాయం అన్ని విధాలా అందిస్తాం. మీ కోసం మేమున్నాం అని మంత్రులు హామీ ఇచ్చారు.

## అవినీతిపై పోరాటానికి
## ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి
### - ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్



అమరావతి, నవంబర్ 2: లక్ష్యం న్యూస్తి అవరోధంగా ఉందని దాన్ని పారదోలాల్సిన అవసరం ఉందని ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ అన్నారు.. విజిలెన్స్ అవేర్నెస్ వీక్ -2025 లో భాగంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం ఉదయం సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజున అవినీతికి వ్యతిరేకంగా విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ ను చేపట్టడం జరుగుతుందన్నారు. నవంబర్ రెండో తారీకు వరకు దీనిపై ప్రజల్లో దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తారన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీని చేపట్టామన్నారు. రాష్ట్రంలో విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతి లలో కూడా సైకిల్ ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి అడ్డుగోడగా ఉన్న అవినీతిని పారదోలాల్సి ఉందన్నారు. అవినీతి అనేది రెండువైపులా అంటే ఇచ్చే వారు పుచ్చుకునే వారిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఏదైనా అవినీతిపై మీరు ఫిర్యాదు చేయాలనుకుంటే 1064 కు కాల్ చేయవచ్చాన్నారు. దీనిపై వెంటనే అవినీతి నిరోధక శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు.. అవినీతిపై పోరాటంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి మనకి చాలా సపోర్టు ఉందని తెలిపారు.. ఉదయమే సైకిల్ ర్యాలీలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు..
ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ బెంజ్ సర్కిల్ బందరు రోడ్డు మీదుగా పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం కు చేరుకుంది. సైకిల్ ర్యాలీలో ఎసిబి డైరెక్టర్ ఆర్. జయ లక్ష్మి, హెడ్ క్వార్టర్స్ అడిషనల్ ఎస్పీ సుధాకర్, అడిషనల్ ఎస్పీలు మహేందర్, దిలీప్ కిరణ్, ఏసీబీ అధికారులు, యువత పాల్గొన్నారు.

## 4న కృష్ణా జిల్లాలో
# వైయస్ జగన్ పర్యటన

**విజయవాడ: లక్ష్యం న్యూస్** వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 4వ తేదీన కృష్ణా జిల్లాలో పర్యటించనున్నారు. పెడన నియోజకవర్గం గూడురులో వైయస్ జగన్ పర్యటిస్తారు మోంథా తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను వైయస్ జగన్ పరిశీలించనున్నారు. మోంథా తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించనున్నారు. వైఎస్ జగన్ కృష్ణా జిల్లా పర్యటనకు సంబంధించిన పర్యటన వివరాలను వైయస్ఆర్‌సీపీ నేతలు తలశిల రఘురాం, పేర్ని నానిలు

# మొంథా బాధిత చేనేతలకు భరోసా

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- నీటి మునిగిన నూలు, ఇతర రసాయనాలకు రూ.5 వేలు
- 718 మందికి రూ.35.90 లక్షల పరిహారం
- 27,982 తుఫాన్ బాధిత కుటుంబాలుగా గుర్తింపు
- మత్స్యకారుల మాదిరిగా బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం
- ఇతర నిత్యావసరాల పంపిణీ : మంత్రి సవిత

అమరావతి, నవంబర్ 2: లక్ష్యం న్యూస్
మొంథా తుఫాన్ తో నష్టపోయిన చేనేత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. నీటి మునిగి తడిచిపోయిన నూలు, రంగులు, రసాయనాలకు రూ.5 వేల చొప్పున నష్టపరిహారం అందజేస్తున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. వర్షాల కారణంగా ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, పంచదార కేజీ చొప్పున్న నిత్యావసరాలు అందజేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. మత్స్యకారులకు, చేనేతలకు మాత్రమే 50 కేజీల చొప్పున బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల మొంథా తుఫాన్ రాష్ట్రంలో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందేనన్నారు. ఈ తుఫాన్ కారణంగా రైతులతో పాటు చేనేత కార్మిక కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. వర్షాల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సర్వేలో 27,982 చేనేత కుటుంబాలను తుఫాన్ బాధిత కుటుంబాలుగా అధికారులు గుర్తించారన్నారు. తీవ్ర వర్షాల కారణంగా నీట మునిగి మూడు మగ్గాలు దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. 718 మందికి చెందిన



నూలు, రంగులు, రసాయనాలు వంటి ఇతర వస్తువులు నీటిలో తడిచిపోయాయన్నారు. తడిచిపోయిన నూలు, ఇతర రంగులకు రూ.5 వేలు చొప్పున రూ.35.90 లక్షలు అందజేస్తున్నామన్నారు. నీటి మునిగిన మూడు మగ్గాలు స్వల్పం నష్టం చేకూరిందని, ఆ మగ్గాలకు అవసరమైన పరికరాల కొనుగోలుకు బాధితులకు రూ.10 వేలు అందజేస్తున్నామన్నారు. వాటితో పాటు నిత్యాసరాలు అందజేస్తున్నామన్నారు. బాపట్ల జిల్లాలో అత్యధికంగా 8,567 మంది చేనేత కుటుంబాలకు తుఫాన్ కారణంగా నష్టపోయాయన్నారు. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 4,278 కుటుంబాలు, కృష్ణాలో 3,900 కుటుంబాలు, శ్రీకాకుళంలో 3,333 కుటుంబాలు, నెల్లూరులో 2,400 కుటుంబాలు, తిరుపతి జిల్లాలో 1700 కుటుంబాలు మొంథా బాధిత కుటుంబాలు గుర్తించామన్నారు. మిగిలిన జిల్లాల్లోనూ బాధిత కుటుంబాలను గుర్తించి నిత్యావసరాలు అందజేస్తున్నామన్నారు.

# ఆసుపత్రుల నుంచి క్షతగాత్రుల డిశ్చార్జి
## పలాస సిహెచ్ సిలో 11 మందికి కొనసాగుతున్న చికిత్స
## మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



అమరావతి, నవంబర్ 2: లక్ష్యం న్యూస్
శ్రీకాకుళం జిల్లా పలాస-కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో గాయపడి చికిత్స అనంతరం కోలుకున్న వారిని ఇళ్లకు పంపుతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. క్షతగాత్రులకు అందిస్తున్న వైద్యంపై ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ సమీక్షించారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'పలాస కిడ్నీ రీసెర్చి సెంటర్ అండ్ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్ లో చికిత్స కోసం శనివారం చేరిన వారికి వైద్యులు ఉత్తమ సేవలు అందించారు. ఎక్స్ రేలు, ఇతర పరీక్షలు చేసిన అనంతరం వారికి అందించిన చికిత్సతో పూర్తిగా కోలుకున్న 15 మందిని వైద్యులు ఇళ్లకు పంపించారు.

**వైద్య బృందం అప్రమత్తం**

పలాస సామాజిక ఆసుపత్రి లో ప్రస్తుతం 11 మంది చికిత్స పొందుతున్నారు. వైద్యులు అందిస్తున్న చికిత్సతో బాగా కోలుకుంటున్న వీరిలో ఇద్దరు, ముగ్గురు మినహా మిగిలిన వారు మూడు రోజుల్లోగా డిశ్చార్జి అయ్యే అవకాశం ఉంది. వీరికి చికిత్స అందించే విషయంలో వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు" అని మంత్రి తెలిపారు. పలాస సీహెచ్సీలో చికిత్స పొందుతున్న వారిలో ఒకరిని ఆదివారం శస్త్రచికిత్స నిమిత్తం శ్రీకాకుళం లోని జెమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు.

# జోగి రమేష్ అరెస్టు ముమ్మాటికీ అక్రమమే



**తాడేపల్లి: లక్ష్యం న్యూస్**
మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్ను వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా మీరు దొరికిపోయిన టీడీపీ, దీని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతూ మా పార్టీకి చెందిన బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగిరమేష్‌ను అన్యాయంగా అరెస్టు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు. జోగిరమేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను అంటూ వైయస్ జగన్ తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.

**ఎక్స్ వేదికగా వైయస్ జగన్..**

చంద్రబాబు గారూ.. మీ నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా మీరు దొరికిపోయి, దీని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతూ మా పార్టీకి చెందిన బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగిరమేష్‌ను అన్యాయంగా అరెస్టు చేశారు. ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు. జోగిరమేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. గత 18 నెలలుగా ప్రభుత్వం మీది పాలన మీది. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది. పట్టుబడ్డవారిలో మీ పార్టీనుంచి ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మొదలు, మీతోనూ, మీ కొడుకుతోనూ, మీ మంత్రులతోనూ, మీ ఎమ్మెల్యేలతోనూ, అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నవారే. మీరు తయారు చేసిన మీ నకిలీ మద్యాన్ని అంతా అమ్మేది, మీరు తీసుకు వచ్చిన మీ ప్రైవేటు లిక్కర్ షాపుల్లోనే, మీ కార్యకర్తలు, నాయకులు నడిపే బెల్టుషాపుల్లోనే, పర్మిట్ రూములోనే. మరి తయారీ మీది, చేసిన వారు మీవారు, అమ్మేదీ మీరే, కాని బురదజల్లేది, అక్రమ అరెస్టులు చేసేది మాత్రం మావాళ్లని. నిన్న కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటకు కారణమైన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టిమళ్లించడానికి, మోంథా తుపాను కారణంగా కుదేలైన రైతు గోడును పక్కదోవపట్టించడానికి ఈ అక్రమ అరెస్టుకు పాల్పడి, దుర్మార్గానికి ఒడిగట్టారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జోగిరమేష్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటిరోజే అరెస్టుకు దిగారంటే చంద్రబాబుగారూ.. మీరు ఎంతగా భయపడుతున్నారో అర్థం అవుతోంది. నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు భయమెందుకు చంద్రబాబుగారూ? ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? మీ జేబులో ఉన్న సిట్ మీరు ఏం చెప్తే అది చేస్తుంది. మీరు సిట్ అంటే సిట్.. స్టాండ్ అంటే స్టాండ్. మీ మాఫియా వ్యవహారాల మీద మీరే విచారణ చేయించడం హాస్యాస్పదం కాదా? ఇలాంటి రాక్షస పాలనలో మీ నుంచి ఏమి ఆశించగలం.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
సోమవారం 3-11-2025

# నిరుద్యోగులకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి



**గుంటూరు నవంబర్ 2 లక్ష్యం ప్రతినిది**

ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీని అమలు చేయకపోతే, కూటమి ప్రభుత్వాన్ని కూలుస్తామని యువజన ,విద్యార్థి ఐక్యవేదిక హెచ్చరించింది. ఆదివారం కొత్తపేట మల్లయ్య లింగం భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి ఏఐ వైఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వలి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ,డి వై ఎఫ్ ఐ నేత కృష్ణ తేజ హాజరయ్యారు. ఎన్నికలకు ముందు తెలుగుదేశం ,బిజెపి ,జనసేన కూటమి, నిరుద్యోగులకు పలు హామీలు ఇచ్చిందన్నారు. ముఖ్యంగా ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామనిహామీ ఇచ్చారన్నారు.అయితే ఇప్పటివరకు విడుదల చేయకుండా మొండి చేయి చూపిందన్నారు .అలాగే రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించడాన్ని సహించబోమన్నారు .ప్రైవేటీకరణతోపేద ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు వైద్య విద్య, అందరిని ద్రాక్షల ప్రభుత్వం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు .అలాగే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఆశలు కల్పించి, ఇంతవరకు ఆ ఊసే మరిచిందన్నారు .ఇప్పటికైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, వైద్య కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలని, అమరావతిని ఫ్రీ జోన్ చేయాలని రాజేంద్ర డిమాండ్ చేశారు. ఉపేక్షిస్తే యావత్ నిరుద్యోగులు ,విద్యార్థులు ఐక్యంగా ఓటమి ప్రభుత్వంపై పోరుబాట పడతామని, రాజేంద్ర ,వలి,కృష్ణ తేజ హెచ్చరించారు.

# వన్డే మ్యాచ్ లో భారత్ విజయాన్ని కాంక్షిస్తూ పూజలు



**గుంటూరు నవంబర్ రెండు లక్ష్యం ప్రతినిధి** ఆదివారం సాయంత్రం ముంబైలో జరిగే ప్రపంచ మహిళల వన్డే క్రికెట్ కప్ పోటీల్లో భారత్ విజయాన్ని పొందాలని కూటమిమహిళ నేతలు ఆకాంక్షించారు .ఆదివారం ఉదయం గార్డెన్స్ లోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .తెలుగుదేశం పార్టీ మహిళానాయకులు, బిజెపి మహిళనాయకులు, జనసేన మహిళానాయకులు ఈ పూజలో పాల్గొన్నారు.ఆలయ పూజారి మాధవ్తతో కలిసి స్వామివారి పూజలో పాల్గొన్నారు.. భారత్ బిదక్షిణాఫ్రికా మధ్య జరిగే మహిళల వన్డే వరల్డ్ మ్యాచ్లో భారత్ మహిళా జట్టు గెలవాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులతో భారత విజయం సాధిస్తుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు .ప్రధాని మోడీ నాయకత్వంలో ,టిడిపి అధినేత చంద్రబాబు నాయకత్వంలో ,జనసేన నేత పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. అన్ని రంగాల్లో మహిళలు పురోగమించడానికి మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కల్పిస్తున్న ప్రోత్సాహం మరవ రానిది అన్నారు .వన్డే క్రికెట్ మ్యాచ్ లో మహిళా జట్టు గెలుస్తుందని అందుకు భగవంతుని ఆశీస్సులు అవసరమని, కూటమి నేతలు పేర్కొన్నారు.

# రైతు కన్నీరు తుడవని రాష్ట్రం ఎప్పటికీ ఎదగదు

## -సిపిఐ నేత జంగాల



**గుంటూరు నవంబర్ 2 లక్ష్యం ప్రతినిధి**

ఇటీవల కురిసిన మోంథా తుఫాన్ రాష్ట్ర వ్యాప్తంగా పంట పొలాలు నీట మునిగిపోవడంతో రైతులు చేతికొచ్చిన పంటలు నష్టపోవడంతో రైతు కన్నీరు మున్నీరుగావిలవిలలాడుతున్నారని సిపిఐ రాష్ట్ర నాయకులు జంగాల అజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం గుంటూరు నగరంలోని సిపిఐ కార్యాలయం మల్లయ్య లింగం భవనంలో సిపిఐ రాష్ట్ర నాయకులు జంగాల అజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలలో పంటలు తీవ్ర నష్టం చవిచూశాయి. వరి, కంద, మిరప, మినుము, క్యాలీఫ్లవర్, అరటి వంటిపంటలుపూర్తిగాధ్వంసమయ్యాయి. రైతులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు నేలమట్టమవడంతో ఆర్థికంగా కుప్పకూలిపోయారని జంగాల అజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు."ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడల్లా అన్నదాతే ఎక్కువగా నష్టపోతాడు. ప్రతి సారి రైతు బాధ పునరావృతమవుతూనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతుల పంటలకు బీమా పథకాన్ని సమర్థంగా అమలు చేయాలి. రైతు కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించాలి" అని డిమాండ్ చేశారు. "రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, వర్షాల వల్ల పంటలు పాడైపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాంటి సందర్భాల్లో ప్రభుత్వాలు సహాయ చర్యల విషయంలో మీనమేషాలు లెక్కించడం సిగ్గుచేటు" అని మండిపడ్డారు.రైతు సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం ప్రజల దృష్టిని పిపిపి ప్రాజెక్టుల మోజుతో మరల్చే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. "అన్నదాత కన్నీరు తుడవని ఏ దేశం కూడా పురోగతి సాధించలేదని చరిత్ర చెబుతోంది. యుద్ధ ప్రాతిపదికన రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రాకపోతే గుంటూరు జిల్లాతో ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతాం" అని జంగాల హెచ్చరించారు

# టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా ఎర్రన్నాయుడు వర్ధంతి వేడుకలు

**– కింజరాపు ఎర్రన్నాయుడు చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు, కార్యకర్తలు**



**మంగళగిరి నవంబర్ 02 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి):**దివంగత నేత, మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు వర్ధంతి వేడుకలను ఆదివారం టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో కింజరాపు ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆదర్శాలతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి మూలస్తంభంగా సేవలందిస్తూ, పేదల పాలిట మహానాయకుడిగా వెలుగొందిన సిక్కోలు సింహం కింజరాపు ఎర్రన్నాయుడు అని పేర్కొన్నారు. ప్రజా సేవలో తిరుగులేని నిబద్ధత, నిజాయితీ, ఆత్మీయత కలబోసిన నాయకులు ఎర్రన్నాయుడు అని కొనియాడారు. మూడు దశాబ్దాలకు మించిన రాజకీయ జీవితంలో మచ్చలేని చరిత్రను సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, గోశాల రాఘవ, వడిశా నరేష్, నేరెళ్ల బాలాజీ, రుద్రు శ్రీను, ఎండీ ఆరిఫ్, ఎండీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టును స్వాగతిస్తున్నాం

**గుంటూరు నవంబర్ 2 లక్ష్యం ప్రతినిది**

కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి, వైసిపి నేత జోగి రమేష్ ను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య బద్ధమని ఎమ్మెల్యే గళ్ళ మాధవి అన్నారు .ఆదివారం శ్రీనివాసరావు తోటలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జోగి రమేష్ కల్తీ మద్యం కేసులో పేకల్లోతు కూరుకుపోయాడన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన జోగే రమేష్ను అరెస్టు చేసి వేధింపులకు గురి చేస్తున్నారంటూ ,జగన్ కుట్ర రాజకీయాలకు తెర తీయడం దుర్మార్గమన్నారు.బడుగు



బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిని వేదిస్తారు అనడం ముమ్మాటికి అబద్ధం అన్నారు. తాను కూడా బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తినేనని మాధవి అన్నారు. చట్టం ముందు అందరూ సమానులేఅన్న విషయాన్ని జగన్ గుర్తించాలని హితవుపలికారు .కల్తీ మద్యంతో మందుబాబుల ప్రాణాలతో చెలగాటమాడి,తప్పు చేసిన జోగికి శిక్ష తప్పదని మాధవి హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఎవరు నేరానికి పాల్పడిన ,చట్టం ముందు అందరూ సమానులేనని, శిక్ష తప్పదని, ఇదే విషయాన్ని జగన్ గుర్తించాలని ,మాధవి హితవు పలికారు.

# మాంస కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ నాయుడు మాంస దుకాణాలు, పరిసర ప్రాంతాలను పరిశీలించి మాంసం నాణ్యతను పరిశీలించారు



ప్రజలకు నాణ్యమైన మాంసం అందించాలనివ్యాపారస్తులకు తెలియజేశారు. నాణ్యత లోపించిన దుకాణాలు మాంసం విక్రయిస్తున్నటువంటి వారిపై మొదటి హెచ్చరిక గా జరిమానా విధించి ప్రజల ఆరోగ్యాలు దృష్టిలోపెట్టుకొని మాంసంవిక్రయాలుజరపాలని మాంసం నాణ్యత కోసం తగిన జాగ్రత్తలు తీసుకొని అవి ప్రజలకు విక్రయించాలని అలాగే వైద్య ప్రమాణాలు చూసి కోళ్లను కానీ పొట్టేళ్లను గొర్రెలను మేకలను ఇతరత్రా మాంస ఉత్పత్తులను ప్రజలకు అందజేయాలని వ్యాపారస్తులకు తెలియజేశారు ఇందులో భాగంగా గుంటూరు ప్రాంతంలో పొన్నూరు రోడ్డు, నంది వెలుగు రోడ్డు, డొంక రోడ్డు, అమరావతి రోడ్డు, ఓల్డ్ మటన్ మార్కెట్, టూ టౌన్ గుంటూరు లోని మాంసం దుకాణాలను తనిఖీ చేసి తగిన జాగ్రత్తలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చంద్ర దండు ప్రకాష్ నాయుడు,కార్పొరేషన్ డైరెక్టర్లు ఇంటిమాలప్రవీణ, మీట్ కార్పొరేషన్ ఎండి సుబ్బరత్నమ్మ, గుంటూరు నగర కార్పొరేషన్ శానిటరీ సూపర్వైజర్ ఆయుబ్ ఖాన్, ప్రసన్న సాయి, సాంబయ్య, రాంబాబు, రాజేశ్వరి, రాజ్ కుమార్,



వెటర్నరీ డాక్టర్ రాజు గుంటూరు నగర కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ మద్యపానం, రాత్రి వేళల్లో అనుమానాస్పద సంచారం సహించం:.ఎస్పీ జిందాల్

**గుంటూరు నవంబర్ 2 లక్ష్యం ప్రతినిధి**

రాత్రి వేళల్లో చట్ట వ్యతిరేక ,అసాంఘిక కార్యక్రమాలను కట్టడి చేసే లక్ష్యంతో ,స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు ఎస్పి వకుల్ జిందాల్ వెల్లడించారు. ఆదివారం జిల్లావ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 513 మందిపై 477కేసులు నమోదు చేశామన్నారు. టౌన్ న్యూసెన్స్ ఆక్ట్ కింద 301 మందిపై 301 కేసులు నమోదు చేశామన్నారు. అలాగే బహిరంగ మద్యపానం చేసే వారిపై 176 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. బహిరంగ మద్యపానం చేస్తే కేసులు తప్పవని హెచ్చరించారు .అలాగే రాత్రివేళల్లో రోడ్లపై అనవసరంగా సంచరిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు .అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యక్రమాలను కట్టడి చేసే లక్ష్యంతో ఈ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు .ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రిపూట గస్తీ ఉంటుందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, రౌడీ షీటర్లు ,సస్పెక్ట్ సీట్లు



ఉన్నవారు, చోరీలకు పాల్పడేవారు కనిపిస్తే 112 నెంబర్ కు డయల్ చేసి చెప్పాలని ఎస్పీ కోరారు. చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు .ఇకపై ప్రజలు,పనులు ఉంటే తప్ప అర్ధరాత్రి పూట రోడ్లపైకి రావద్దని ఎస్పీజిందాల్ సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ తమ ధ్యేయమన్నారు

# హరి హర మహల్ వద్ద గీత ఐ హాస్పిటల్ పున :ప్రారంభం



**గుంటూరు నవంబర్ 2 లక్ష్యం ప్రతినిధి**

అధునాతన కంటి వైద్య సేవలతో నూతనంగా గీత ఐ హాస్పిటల్ పున ప్రారంభం కావడం హర్షదాయకమని ఎమ్మెల్యేలు నక్క ఆనందబాబు, గళ్ళ మాధవి, మాజీ ఎమ్మెల్యే మోదుగులవేణుగోపాల్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం హరిహర మహల్ వద్ద సర్వహంగులతో అదునాతన వైద్య సాంకేతిక పరికరాలతో ఏర్పాటుచేసిన గీత ఐ హాస్పిటల్లోసేవలను లాంచనంగా ప్రారంభించారు. హాస్పిటల్లోని ఆప్తమాలజీ విభాగాలను పరిశీలించారు. మేనేజ్మెంట్ వైద్యులు డాక్టర్ నరసింహారావు, డాక్టర్ కృష్ణ, డాక్టర్ ప్రత్యూష తదితరుల ను అభినందించారు .ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. గత ఎనిమిదేళ్లుగా గీత ఐ హాస్పిటల్ నగరంలోని ప్రజలందరికీ మెరుగైన కంటి వైద్యాన్ని అందిస్తుందన్నారు. ఈ క్రమంలో నూతన టెక్నాలజీతో ,నూతన పరికరాలతో అంతర్జాతీయ స్థాయిలో అధునాతన భవనంలోకి, గీత హాస్పిటల్ అందుబాటులోకి తీసుకురావడం సంతోషదాయకమన్నారు. కంటికి సంబంధించిన అన్ని జబ్బులను గీత హాస్పిటల్ లో అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని విజయవాడ, విశాఖ, తెలంగాణలోని హైదరాబాద్, తమిళనాడులోని చెన్నై వంటి సుదూర ప్రాంతాలకు మెరుగైన వైద్యం కోసం వెళ్లే పరిస్థితి రాకుండా, గీత ఐ హాస్పిటల్ లో అన్ని సదుపాయాలు కల్పించడం రాజధాని వాసులకు ముఖ్యంగా నగరవాసులకు వరమనీ నక్క ఆనందబాబు మాధవి ,మోదుగుల, రాయపాటి అన్నారు. అనంతరం డాక్టర్ కృష్ణ మాట్లాడారు. కంటికి సంబంధించిన శుక్లాలు, నరాలు, గాయాలు ఇతరత్రా అన్ని రకాల కంటి వైద్యాన్ని నిపుణులైన వైద్య బృందంతో, ప్రపంచ స్థాయి వైద్య టెక్నాలజీతో రోగులకు సేవలందిస్తామన్నారు. అందరూ ఈ అధునాతన కంటి వైద్య సేవలను సద్వినియోగంచేసుకోవాలనిడాక్టర్ కృష్ణ, డాక్టర్ ప్రత్యూష కోరారు.

# మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఇండియా గెలవాలని ప్రత్యేక పూజలు

## - శ్రీ లక్ష్మినరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలుగు మహిళలు

మంగళగిరి నవంబర్ 02 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి) మొంభైలోని డీవై పాటిల్ స్టేడియంలో భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించాలని ఆదివారం ఉదయం శ్రీలక్ష్మినరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి శ్రీలక్ష్మినరసింహాస్వామి ఆశీస్సులతో టీమ్ ఇండియా ఫైనల్ మ్యాచ్‌లో బాగా ఆడి గెలవాలని కోరుకున్నారు. ముందుగా స్వామి వారిని దర్శించుకుని, కొబ్బరి కాయలు కొట్టి స్వామి వారి తీర్థ ప్రసాదం అందుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు టీమ్ ఇండియా గెలవాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. భారత్ మహిళా జట్టుకు కోట్లాది మంది అభిమానులు ఆశీస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. ఎటు చూసినా టీమిండియా గెలవాలన్న నినాదామే వినిపిస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ,



మంగళగిరి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి మంగళగిరి పట్టణ తెలుగు మహిళా ఉపాధ్యక్షులు సింహాద్రి బేబీ రాణి, ఇండ్ల రజనీ, సలా లీలావతి, దండే శ్రీలక్ష్మీ ,బొడ్డు భాగ్యలక్ష్మి, మరియు మహిళ నాయకులు పాల్గొన్నారు.

# ది మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



- అధ్యక్షులుగా అవ్వారు కృష్ణ
- ప్రధాన కార్యదర్శిగా శంకర్ రెడ్డి

**మంగళగిరి నవంబర్ 02 ( లక్ష్యం న్యూస్**మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎయిమ్స్ వైద్యశాల వద్ద గల ఎకో పార్కు నందు ఆదివారం ఉదయం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అవ్వారు కృష్ణ, గౌరవాధ్యక్షులుగా పూర్వపు అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఆలేటి పూర్ణ, చంద్రకేవి వెంకట దుర్గారావు, ప్రధాన కార్యదర్శిగా కే శంకర రెడ్డి, సహాయ కార్యదర్శులుగా డోగిపర్తి నరేంద్ర, బాణాల నాగేశ్వరరావు, ట్రెజరర్ గా నేరెళ్ల లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా కుక్కమళ్ళ ప్రభాకర్, షేక్ అహ్మద్ షరీఫ్, తిరువీధుల నరసింహమూర్తి, కనిగిరి శ్రీరాములు, రుద్రు మోహన్, సలహా కమిటీ సభ్యులుగా మంచా విజయ్ మోహన్, జిలాని, అంకం శ్రీనివాసరావు (బాబు), ఎలీషా, విఠల్ రావు, వీసం వెంకటేశ్వరరావు, హరిశ్చంద్ర ప్రసాద్, బాణాల రామారావు, కొమ్మారెడ్డి వీరారెడ్డి, జంజనం వెంకట సాంబశివరావు, గోలి బాలమోహన్, షేక్ హుస్సేన్ లను

# తేజస్వి యాదవ్ - మహాగడ్ బంధన్- బీహార్ లో గెలుపు ఖాయం

**బాపట్ల రూరల్ నవంబర్ 02(లక్ష్యం న్యూస్**దర్శి పెద మస్తాన్ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సమేత కృష్ణ భగవాన్ గుడిలో యాదవ ఎంప్లాయిస్ మరియు ప్రొఫెషనల్ అసోసియేషన్ బాపట్ల జిల్లా నాయకత్వంలో పెద్దల సమక్షంలో, తేజస్వి యాదవ్ నాయకత్వంలోని మహా గడ్ బంధన్ బీహార్ లో, నవీన్ యాదవ్ తెలంగాణలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో, నవంబర్ లో జరగబోవు ఎన్నికలలో ఘన విజయం సాధించాలని పూజలు చేయడం జరిగింది అన్నారు.మేధ శ్రీనివాసరావు వై పి ఏ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా బీహార్ లో అధికారంలో ఉన్న నితీష్ కుమార్ 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తాము సాధించిన విజయాలను ప్రజలకు వివరించి తమకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించ వలసింది పోయి ఎప్పుడో గత 20 సంవత్సరాల క్రితం అధికారంలో ఉన్న లాలూ ప్రసాద్



యాదవ్ రబ్రీదేవి ప్రభుత్వాలలో లోటుపాట్లు ఉన్నాయని చెప్పటము ఎంతో హాస్యాస్పదం. లాలూ ప్రసాద్ యాదవ్ భారతీయ రైల్వే మంత్రిగా సాధించిన విజయాలు ఐఐఎం, హార్వార్డ్ లాంటి ప్రముఖ విద్యా సంస్థలు గుర్తించి వారు అనుసరించిన యాజమాన్య మెలకువలను అధ్యయనం చేసిన విషయం ప్రజలు మర్చిపోలేదు అదేవిధంగా తేజస్వి యాదవ్ ఉపముఖ్యమంత్రిగా ఉన్న కొద్ది కాలంలోని ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించిన విషయం బీహార్ యువత గుర్తుపెట్టుకొని ఉంది .నితీష్ కుమార్, మోడీ ప్రభుత్వాలు తాము చేసిన అభివృద్ధి మరియు తాము చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు చెప్పి ఓట్లు అడిగే స్థాయిలో లేవని వారు ఒప్పుకున్నట్లు భావించవలసి వస్తుంది.. వారు ఎదురు దాడికి దిగటం ద్వారా తమ బలహీనతలను బయట పెట్టుకోవడమే కాకుండా ఓటమిని అంగీకరించినట్లు తెలుస్తుందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దర్శి సాంబశివరావు ప్రముఖులు మేధావులు ,పులి శరత్ బాబు, బుర్ల నాగరాజు బోయిన శ్రీనివాసరావు వడ్లమూడి నాగరాజు బీసీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు మద్దిబోయిన తాతయ్య మాజీ అధ్యక్షులు, పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, పిన్ని బోయిన ప్రసాద్ యాదవ సామాజిక వర్గ నాయకులు దర్శి సింగయ్య యాదవ్ కొమ్మనబోయిన ఫణి యాదవ్ యెర్రాకుల వాసు యాదవ్యువజన నాయకులు య యల్లావుల సోహిత్ యాదవ్ తదితరులు

# శివ భక్త బృందం అన్నదానం...



**మంగళగిరి నవంబర్ 02 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి):**
మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం స్వామివారి రథం ఎదుట శివ భక్త బృందం ఆధ్వర్యంలో ప్రతి నెల జరిగే అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు మాట్లాడారు. భక్తుల సహకారంతో రామాంజనేయులు కుటుంబం సుమారు 34 సంవత్సరాల నుంచి ప్రతి నెలలో అమావాస్యకు సమీపంలో వచ్చే ఒక ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించుకుంటూ రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం ట్రస్టు బోర్డు చైర్మన్ బోగి కోటేశ్వరరావు, భక్త బృందం ప్రతినిధులు గుండా రామాంజనేయులు, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, గోవాడ రవి, కదం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాకాని శివాలయంలో కార్తీకమాస సందండి



**పెదకాకాని, నవంబర్ 2. లక్ష్యం న్యూస్ :**
కార్తీకమాసము 2వ ఆదివారము పురస్కరించుకొని పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసుకొని శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు, పూజలు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమ్మైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ లైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూలైనులు నడిపారు. కార్తీకమాస 2వ ఆదివారము భక్తుల రాకతో ఆలయములో కార్తీకమాస సందండి నెలకొంది. ఆలయ శానిటేషన్ విషయమ్మె ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించారు. శ్రీ స్వామి వారి అన్నప్రసాదము భక్తులు స్వీకరించారు. క్యూలైనులలో భక్తులకు ఉచితముగా పాలు, మజ్జిగ, త్రాగునీరు దేవస్థానము వారు అందించినారు.
అనంతరము కార్తీక ఆకాశ దీపమును ఏర్పాటు చేసినారు. పోలీసు, ఫైర్, వైద్య, పంచాయితీ తదితర శాఖలు సేవలు అందించారు. పెదకాకాని పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసరు నారాయణస్వామి శాంతి భద్రతలను స్వయముగా పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఆదివారము వివిధ సేవా రుసుములు, అన్నదాన విరాళములు, ప్రసాద విక్రయము ద్వారా రూ.6,50,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. కార్తీకమాస పర్వదినముల నందు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి క్షేత్రమునకు విచ్చేసి శ్రీ స్వామి వారిని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకొని ఆలయ ప్రాంగణములో కార్తీకమాస దీపారాధనలు చేసుకొని శ్రీస్వామి వారికి అభిషేకములు జరిపించుకొనవలసినదిగా దేవస్థాన ఉపకమీషనరు మరియు గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# టీడీపీ సీనియర్ నేత వెలగపాటి కన్నుమూత...



**మంగళగిరి నవంబర్ 02 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి):**
తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి, సీనియర్ నాయకులు వెలగపాటి విలియం గుండెపోటుతో ఆదివారం తెల్లవారుజామున చినకాకాని ఎన్నారై హాస్పటల్లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన వయసు(76)సంవత్సరాలు, భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. శనివారం సాయంత్రం విలియం కు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ హాస్పిటల్ కు తరలించారు. హాస్పటల్లో చికిత్స పొందుతూ తెల్లవారు జామున కన్నుమూశారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి వెలగపాటి చిత్తశుద్ధితో పనిచేస్తూ మంచి గుర్తింపు పొందారు. గతంలో నాలుగు సార్లు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సమర్థవంతంగా పనిచేసి పార్టీలో నాయకుల మన్ననలు పొందారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా పనిచేశారు. ప్రస్తుతం పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు.

# కంటెపూడిలో కార్తీక వన సమారాధన...



- సత్తెనపల్లి పొట్టి శ్రీరాములు పార్క్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహణ.
- పాల్గొన్న సత్తెనపల్లి న్యాయవాదులు, డాక్టర్లు, వ్యాపారస్తులు, ప్రముఖులు...

**సత్తెనపల్లి రూరల్,నవంబర్ 2(లక్ష్యం న్యూస్ ):**
పొట్టి శ్రీరాములు పార్కు ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం కంటెపూడి నలంద ఇంజనీరింగ్ కళాశాల ఎదురు ముప్పాళ్ల రిసార్ట్ లో కార్తీక వన సమారాధన జరిగింది.. ఉదయం కంటెపూడి భ్రమరాంబ మల్లేశ్వరీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రిసార్ట్ లో వన సమారాధన ప్రారంభించారు. పార్క్ , బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు, డాక్టర్లు, న్యాయవాదులు, వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, పట్టణ ప్రముఖులు తదితరులు పార్టీలకు అతీతంగా వన సమారాధనలో పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతీ, సాంప్రదాయాలుబీ వన సమారాధన విశిష్టత బంధాలు, బంధుత్వాలు, స్నేహితులు, చిన్ననాటి జ్ఞాపకాలు, గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు సందడే...సందడిగా గడిపారు. అనంతరం భోజనం, సాయంత్రం అల్పాహారం విందుతో 4 గంటల వరకు గడిపారు. కార్యక్రమంలో న్యాయవాది చలువాది చిన్న సత్యనారాయణ, రాజవరపు శివ నాగేశ్వరరావు, వ్యాపారి పెరుమాళ్ళ లక్ష్మీ శివన్నారాయణ, బీడియర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్, న్యాయవాదులు అనుమోలు జయరామ్, మద్రి వెంకట సుబ్బారెడ్డి, కొల్లా వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ విజయ్ కుమార్, డాక్టర్లు సుధాకర్, మహేశ్వరరెడ్డి, అసోసియేషన్ సభ్యులు యెల్లినేడి రామారావు, గద్దె మురహరి, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, త్రిపురమల్లు రవి, నరిశేటి తాండవ, గన్నమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ రణవీరాంజనేయ బ్రాహ్మణ సమైక్య
# నూతన అధ్యక్షునిగా వైబివి శ్రీనివాసరావు



**యడ్లపాడు నవంబర్ 2 లక్ష్యం న్యూస్**
శ్రీ రణవీరాంజనేయ బ్రాహ్మణ సమైక్య నూతన కార్యవర్గ సభ్యులఎన్నిక ఆదివారం నిర్వహించారు. మండలంలోని బోయపాలెం గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో బ్రాహ్మణ కార్తీక వన సమారాధన జరిగినది. అనంతరం శ్రీ రణ వీరాంజనేయ బ్రాహ్మణ సమైక్య నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా పరాంకుస హనుమాచార్యులు, అధ్యక్షులుగా వైబివి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా వంకాయల పాటి ప్రేమ్ కుమార్, కార్యదర్శిగా వంకాయలపాటి సాయి తేజ, సహాయ కార్యదర్శిగా పెళ్లూరి పవన్ కుమార్, కోశాధికారిగా పెళ్లూరి శ్రీరామమూర్తి, ముఖ్య సలహాదారుగా వంకాయలపాటి ఆనంద్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా ఎం హనుమంతరావు, జి సత్యనారాయణ, ఎస్ మాధురిదేవి, ఎం రేణుక, వి పవన్ కుమార్, కె ధనలక్ష్మి, ఎం రామచంద్రరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని శ్రీ రణవీరాంజనేయ బ్రాహ్మణ సమైక్య కుటుంబ సభ్యులు, పలువురు ప్రముఖులు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

# 5వ సినీ సంగీత విభావరి

**తెనాలి నవంబర్ 02(లక్ష్యంన్యూస్)**
ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి రాజేశ్వరరావు జయంతి మహోత్సవం సందర్భంగా ఈనెల 5వ తేదీ బుధవారం స్థానిక కొత్తపేటలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో సాయంత్రం ఐదు గంటలకు సినీ సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రావిపాటి వీరనారాయణ తెలిపారు. ఆదివారం స్థానిక నాజరుపేట లోని వివేక స్కూలులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాలూరి రాజేశ్వరరావు జయంతి మహోత్సవ, సినీ సంగీత విభావరి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ రావిపాటి వీరనారాయణ మాట్లాడుతూ తెనాలి



కల్చరల్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి వాసురావు సారథ్యంలో వర్ధమాన యువ గాయని మణులు సాహితీ చాగంటి, శ్రీ సౌమ్యలచే సినీ సంగీత విభావరి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో వర్ధమాన యువసినిగాయని సాహితీ చాగంటికీ ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి రాజేశ్వరరావు అవార్డు మరియు గాన కోకిల బిరుదు ప్రధానం జరుగుతుందని తెలిపారు. గాయనీ గాయకులు, కళాభిమానులు కళాకారులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వీరనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ కార్యదర్శి బొల్లి ముంత కృష్ణ, ఐజేయూ సభ్యులు ఓతుకోలు మార్కండేయులు, సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కంకిపాటి రమేష్ కుమార్, బి.సుధాకర్, బెల్లంకొండ వెంకట్, ఈపూరి ప్రేమ్ కుమార్, ఎం.వి రఘునాథరావు, సిహెచ్ శ్రీదేవి, కన్నెగంటి మౌనిక, ఎం.బద్రీనాథ్, ఎస్.డి. రిహాన్, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# గుడిపూడి కార్తీక మాస వన సమారాధనలో డాక్టర్ భార్గవరెడ్డి



**సత్తెనపల్లి రూరల్,నవంబర్ 2(లక్ష్యం న్యూస్):**
సత్తెనపల్లి రూరల్ మండలం గుడిపూడి గ్రామంలో ఏర్పాటుచేసిన కార్తీక మాస వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి... ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర వ్యవసాయ సలహామండలి మాజీ సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి , ఎస్ ఇ సి కమిటీ సభ్యులు పక్కాల సూరిబాబు ,అబ్బూరు వీరాంజనేయులు, కొర్లకుంట వెంకటేశ్వర్లు , కొమెరా శివ శంకర్ , యానాది , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

# ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ బకాయిలు వెంటనే చెల్లించాలి

## రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ డిమాండ్.

తెనాలి నవంబరు02(లక్ష్యంన్యూస్) ఎపిఎస్ ఆర్టిసి లో పదివీ విరమణ చేసిన ఉద్యోగులకు రావలసిన బకాయిలను తక్షణమే చెల్లించాలని పలు రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు డిమాండ్ చేశాయి.లక్షలాది రూపాయిల బకాయిలు ఎంతో కాలంగా రాష్ట్రప్రభుత్వం చెల్లించకుండా తమను తీవ్ర ఇబ్బం దులు గురిచేస్తోందని సంఘాలు నాయకులు ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం తెనాలి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్.ఎం.యు, ఎంప్లాయీస్ యూనియన్, ఎస్.డబ్ల్యుఎఫ్ నేతలు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు ఇల్లా వాప్తంగా వందలాదిగా రిటైర్డ్ ఉద్యోగులున్నారని, తెనాలి డిపోలో18మంది ఉన్నారన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగిక ి గ్రాడ్యుటీ, గ్యాస్యుంటీ, లీవ్ ఎన్ కాష్ మెంట్, ఇతర బకాయి లు 12 నుండి 25 లక్షల వరకు రావలసి ఉందని, 2024 డిసెంబర్ నుండి తాము ఈ బకాయిల కోసం పలు పర్యాయా లు విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుకూండా లేదన్నారు. ప్రతి ఒక్కరికీ కుటుంబ పరంగా అనేక అవసరాలు, పిల్లల పెళ్ళి, ఆరోగ్యసమస్యలు ఉన్నాయని,




రిటైరైన తమ చేతిలో ఇప్పుడు చిల్లిగవ్వకూడా లేదని, ఆవేదన చెందారు. తమకు ఇస్తున్న పింఛన్ కూడా అతితక్కువేనని, ఇటువంటి స్థితిలో తాము ఇన్ని సమస్యలను అదిగమించటం చాలా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సహజంగా రిటైరైన ఉద్యోగులు తమ సంతానానికి వివాహం చేయటం, చిన్నపాటి నివాస వసతి కల్పించుకునే అంశాలు ముఖ్యమైన సమస్యలుగా ఉన్నాయ న్నారు.ఈ తరుణంలో జీవితకాలం కష్టించి పని చేసిన తర్వాత తమకు హక్కుగా రావలసిన మొత్తాన్ని కూడా విడుదల చేయకుండాప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందనా న్నరు.ప్రజా సంక్షేమ పథకాలకు తాము వ్యతిరేకం కాదని ప్రజా సంక్షేమ పథకాల పేరిట వేలకోట్ల రూపాయిలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం తమ బకాయిలు విస్మరించటం దారుణమనా న్నరు.సహజంగా రిటైరైన ఉద్యోగులకు పలు ఆరోగ్యసమస్యలు తలెత్తుతాయని, ఆర్థిక ఇబ్బందుల వలన తాము సరైన వైద్యానికి కూడా నోచుకోలేని పరిస్థితి ఉందన్నారు.ఇప్పటికే సంతానానికి వివాహం చేసిన కొందరు.చిన్నపాటి నివాస వసతి ఏర్పాటు చేసుకున్న మరి కొందరు పీకల లోతు అప్పులలో కూరుకుపోయి ఉన్నామని కలత చెందారు.తమకు రావలసిన బకాయిలను తక్షణమే ఇవ్వాలని,తమ కుటుంబ ాలను కాపాడాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.జనవరి 2026 లోపు తమ బకాయి లు చెల్లించని పక్షంలొ తదుపతి కార్యాచరణ ద్వారా ఆందో ళన సిద్ధమవ ుతామని రిటైర్డ్ ఉద్యోగులు స్పష్టం చేశారు. విలేకరుల సమావేశం సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కొల్లిపర పోలీస్ స్టేషన్ నందు రౌడీ షీటర్ల కౌన్సిలింగ్ : ఎస్సై పి కోటేశ్వరరావు

**కొల్లిపర నవంబర్ 02 (లక్ష్యం న్యూస్)**
మండల కేంద్రంలో ఎస్ఐ పి.కోటేశ్వరరావు ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల పోలీస్ స్టేషన్ నందు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇవ్వబడుతుంది, మీరు ప్రతి విషయంలోనూ తగాదా, కొట్లాట, మద్యం సేవించడం, ఇతరులను దూషించటం, మీరు అసాంఘిక కార్యక్రమాలు పాల్పడిన యెడల మీ మీద తీవ్రమైన చర్యలు తీసుకొనుటకు వెనకాడము. ముఖ్యంగా సమాజంలో నేరవృత్తిని వదిలేసి మీరు మీ కుటుంబాలను చక్కగా చూసుకుంటూ మంచి స్థాయిలో ఎదగాలని,



మీరు కూడా ఆరోగ్యంగా ఉండి మీ కుటుంబాలను కూడా బాగా చూసుకోవాలని, సమాజంలో కలిసిమెలిసి ఉండాలని సూచనలు చేశారు. 10 సంవత్సరాల వరకు మీ మీద ఎటువంటి కంప్లైంట్ లేకుండా చూసుకుంటే రౌడీ షీట్ తీసివేయడం జరుగుతున్నది, అది కూడా గుంటూరు జిల్లా ఎస్పీ నుండి డిఎస్పీ సూచనల మేరకు నేరవృత్తిని వదిలేసినందుకు మీద రౌడీ షీట్ తీసివేయడం జరుగుతున్నది అని సిఫార్సు వచ్చిన మేరకు రౌడీషీట్ ఎత్తివేయడం జరిగినది అని తెలియపరుస్తాం.

# నకిలీ మద్యం కేసు: మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు



## - చట్టం ప్రకారమే చర్యలు: మాజీ మార్కెట్. యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు

**మాచర్ల రూరల్: (లక్ష్యం న్యూస్ లక్ష్యం న్యూస్ )**

: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన నకిలీ మద్యం తయారీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి జోగి రమేష్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అరెస్టు చేసింది. చట్టం తన పని తాను చేసుకుపోతుందనేదానికి ఈ అరెస్టు నిదర్శనమని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో వై.సి.పి.పై తీవ్ర ఆరోపణలు చేశారు.

**ప్రధాన సూత్రధారి ఆయనే:**

అన్నమయ్య జిల్లా ములకలచెరువు గ్రామంలో నకిలీ మద్యం తయారీ కేంద్రం బయటపడిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఏ-1 ముద్దాయి అద్దెపల్లి జనార్దన్ రావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే జోగి రమేష్ అరెస్టు అయినట్లు యాగంటి వెల్లడించారు. జోగి రమేష్ ఆధ్వర్యంలోనే ఈ నకిలీ మద్యం తయారీ జరిగిందని, ఆయనే ప్రధాన సూత్రధారి అని సిట్ అధికారులు నిర్ధారించారని ఆయన తెలిపారు. వై.సి.పి. పాలనలోనే ఈ నకిలీ మద్యం వ్యాపారం మొదలైందని, జనార్దన్ రావుకు దక్షిణాఫ్రికాలో డిస్టిలరీ పెట్టడానికి ఆర్థిక సహాయం చేస్తానని నమ్మబలికి ఈ వ్యాపారాన్ని ప్రారంభించినట్టు ఆరోపించారు.

**దిక్కు తోచని వై.సి.పి. కుట్ర:**

కూటమి ప్రభుత్వమే నకిలీ మద్యం తయారు చేస్తోందని వై.సి.పి. నాయకులు తప్పుడు ప్రచారం చేయబోయి, ఇప్పుడు తమ నాయకులే పట్టుబడటంతో వారే తవ్విన గుంతలో వారే పడ్డారని యాగంటి మల్లికార్జునరావు ఎద్దేవా చేశారు.

**"దయ్యాలు వేదాలు వల్లించినట్లు":**

తన అరెస్టు అక్రమమని జోగి రమేష్ అనడాన్ని ఆయన ఖండించారు. అది "దయ్యాలు వేదాలు వల్లించినట్లు" ఉందన్నారు. కూటమి ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా పనిచేస్తుందని, అక్రమ అరెస్టులు చేసే సంస్కృతి తమది కాదని స్పష్టం చేశారు. వై.సి.పి. హయాంలో ఆధారాలు లేకుండానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు అచ్చం నాయుడు, కొల్లు రవీంద్ర, అయ్యన్నపాత్రుడు వంటి నాయకులను అరెస్టు చేసి హింసించిన అక్రమాలను ప్రజలంతా చూశారని గుర్తు చేశారు. అందుకే, జోగి రమేష్ అరెస్టు సక్రమమేనని ఆయన తేల్చి చెప్పారు.

**కులాల ప్రస్తావన వద్దు:**

బీసీ మంత్రిని అరెస్టు చేయడం అక్రమం అంటూ వై.సి.పి. నాయకులు చేస్తున్న ఆందోళనను ఆయన తప్పుపట్టారు. వై.సి.పి. పాలనలో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు తప్పుడు కేసుల వల్ల ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆ పార్టీ ఎమ్మెల్సీ అనంతబాబు ఒక ఎస్సీని చంపిన సంఘటనను మర్చిపోలేమన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అన్ని కులాలను సమానంగా చూస్తామని, తప్పు చేసిన వారు ఏ కులమైనా చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు. వై.సి.పి. నాయకులు కులాల మధ్య కుంపటి రాజేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని యాగంటి మల్లిఖార్జునరావు ఆరోపించారు.

# భాగవత సప్తాహ పారాయణ భక్తులను సన్మానించిన నరేంద్ర సువర్ణ కుమారి



**యడ్లపాడు నవంబర్ 2 లక్ష్యం న్యూస్**

మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరము కార్తీక మాసంలో భాగవత సప్తాహ పారాయణం గత నెల 26వ తేది ఉదయం 9 గంటల నుండి చదవడం ప్రారంభించి ఈ నెల 1వ తేదీన ఏకాదశి శనివారం సాయంత్రం పూర్ణాహుతితో కార్యక్రమం ముగిసింది. ఈ సప్తహా%శీ% లో పారాయణం చేసిన పావులూరి నాగేశ్వరరావు, కామేపల్లి ఆంజనేయులు, శేషగిరి వెంకటేశ్వర్లు, పావులూరి సామ్రాజ్యం, పావులూరి భ్రమరాంబ, రాయి అంజనీ దేవి, పావులూరి సుబ్బాయమ్మ, అర్చకులు దీక్షితులు, భాగవత సప్తాహం పారాయణం చేసిన వారికి నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ అధ్యక్షురాలు సువర్ణ నరేంద్ర కుమారి ఓం శ్రీ ఆంజనేయం కండువాలతో సత్కరించినారు. ఈ యొక్క కార్యక్రమంలో కమిటీ పెద్దలు, గ్రామ ప్రజలు, మరియు భక్తులు, ఎన్. ఎస్. కె. ఫౌండేషన్ అధ్యక్షురాలు నరేంద్ర సువర్ణ కుమారి, ఉప అధ్యక్షుడు ఎందేటి ప్రసాదరావు పాల్గొన్నారు. పారాయణం చేసిన భక్తులు మాట్లాడుతూ గత 47 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరము క్రమం తప్పకుండా పారాయణం చేస్తున్నామని, ఈ సంవత్సరం మమ్మల్ని గుర్తించి సత్కరించిన నరేంద్ర సువర్ణ కుమారి గారికి మా ధన్యవాదములు అని అన్నారు. 2వ తేదీ ఆదివారము కార్తీక సమారాధన అన్న సంతర్పణ జరిగినది.



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ శత జయంతి వుత్సవాలను పురస్కరించుకొని కేసినేని ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తూ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తన వంతు సహాయంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ విజయవాడ రాజకీయాల్లోకి ప్రవేశించారు .తనుచేస్తున్న వ్యాపారాలను పక్కనపెట్టి ఎన్నో వ్యయ ప్రయాసలను లెక్కజేయక దాదాపు రెండు సంవత్సరాలు ప్రభుత్వం ఏర్పడేదాకా విజయవాడ నియోజకవర్గ ప్రజలకు తన కేశినేని ఫౌండేషన్ ద్వారా సేవలందించారు దానిలో భాగంగా తన మొబైల్ అన్న కాంటీన్ ల ద్వారా లక్షలాది పేద మధ్య తరగతి ప్రజల ఆకలి తీర్చిన మహానుభావుడు అన్నదాత కేశినేని చిన్ని. వేలాది పేద విద్యార్థిని, విద్యార్థులకు ఫీజులకు, పరీక్షలకు, పుస్తకాలకు ఆర్థిక సహాయం చేసిన గొప్ప వ్యక్తి మన కేశినేని చిన్ని అన్న ఎన్టీఆర్ పేరిట దాదాపు 35 మెగా హెల్త్ క్యాంపు లను నిర్వహించి అనారోగ్యంతో ఉన్న పేద మధ్యతరగతి వ్యక్తులకు వైద్య సహాయాన్ని అందించి వారి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించి వైద్య నారాయణుడు అయ్యాడు ఏ కొండూరులో వేలాది కిడ్నీ రోగులకు కూడా ఉచితంగా మందులు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు వేలాది కార్యకర్తల కుటుంబ ఇబ్బందుల్లో ఒక అన్నలా బాసటగా నిలిచి వారిని ఆదుకొని ఆపద్బాంధవుడు అయ్యాడు. జిల్లాలో గాని, రాష్ట్రంలో గాని, పార్టీ పిలుపునిచ్చిన అనేక కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించి పార్టీ కార్యకర్తలకి నాయకులకి ఆత్మీయుడుగా అత్యంత చేరువయ్యారు ఇన్ని సేవా కార్యక్రమాలు చేయబట్టే ఘనమైన చరిత్ర కలిగిన విజయవాడ నియోజకవర్గానికి పార్లమెంటు సభ్యుడు కాగలిగాడు. అంతేగాని ఇలా ఏదో లాటరీ కొట్టినట్టు రాత్రికి రాత్రే ఎంపీ అవలేదు. అంతలా జనం హృదయాలను గెలవబట్టే దాదాపు 2లక్షల 85వేల మెజారిటీతో ఘన విజయం సాధించారు.

# స్మశాన వాటికలో 'స్వచ్ఛభారత్' మెరుపులు

## శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో 'స్వచ్ఛ మాచర్ల' సంకల్పం



**మాచర్ల రూరల్ : (లక్ష్యం న్యూస్ )**

'స్వచ్ఛభారత్' లక్ష్యంగా, 'స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం మూడో విడతను శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారు హిందూ స్మశాన వాటికలో నిర్వహించారు. ఆదివారం ఈ శ్రమదానం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. జమ్మలమడక రహదారిలోని హిందూ స్మశాన వాటికలో పరిశుభ్రత అవశ్యకతపై నిర్వాహకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, బి.జె.పి. జిల్లా నాయకులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

**పిచ్చి మొక్కల తొలగింపు, శుభ్రత:**

స్వచ్ఛంద కార్యకర్తలు స్మశాన వాటిక ఆవరణలోని పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించారు. చెత్తాచెదారాన్ని కుప్పలుగా పోసి, మున్సిపల్ ట్రాక్టర్‌ల ద్వారా తరలించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా, 'స్వచ్ఛ మాచర్ల, గ్రీన్ మాచర్ల' సంకల్పంతో ఆవరణలోని మొక్కలను అందంగా కత్తిరించి, పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ, శ్రీ రామకృష్ణ సేవా సమితి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మహిళలు, యువత స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, మరింత ఎక్కువ మంది ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "మన ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని, మంచి ఆరోగ్యంతో జీవించినప్పుడే మహానుభావులు కలలు కన్న నవభారత నిర్మాణం జరుగుతుంది" అని ఆయన ఉద్ఘాటించారు

**మహనీయుల స్ఫూర్తితో:**

స్వామి వివేకానంద స్ఫూర్తితో 'మానవ సేవయే మాధవ సేవ', మహాత్మా గాంధీ స్ఫూర్తితో 'పరిశుభ్రతలోనే పరమాత్ముడు' ఉన్నాడు అనే సూత్రాలను అనుసరిస్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితోనే తాము ప్రతి ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ఈ 'స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని వివరించారు. స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనదలచినవారు 944006813 లేదా 9346162835 నంబర్లను సంప్రదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు పి. హరిబాబు, పి. శ్రీనివాస రావు (ఆర్టీసీ), పల్నాడు శ్రీనివాసరావు, రిటైర్డ్ హెడ్ మాస్టర్ అందుగుల చంద్రయ్య, ముత్యాల పాపిరెడ్డి, సి.హెచ్. రుక్మిణి, జి. ప్రభావతి, టి. నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందేల స్థావరంపై మెరుపు దాడి చేసిన ఎస్ఐ పుల్లారావు



**నాదెండ్ల నవంబర్ 2 లక్ష్యం న్యూస్**

ఎండుగుంపాలెం నుండి కోమటినేనివారిపాలెం వెళ్ళే దారిలో కోడిపందేలు నిర్వహిస్తున్నరని వచ్చిన పక్కా సమాచారం మేరకు కోడి పందాల స్థావరంపై ఎస్ఐ జి. పుల్లారావు తన సిబ్బందితో మెరుపు దాడి నిర్వహించారు. అనంతరం ఎస్ ఐ జి పుల్లారావు మాట్లాడుతూ ఈ దాడుల్లో 26 ద్విచక్రవాహనాలు, ఒక ఆటో, నాలుగు కోడి పుంజులు, 10 సెల్ ఫోన్లు, రూ. 19,400 నగదు స్వాధీనం చేసుకున్నామని, పోలీసులను చూసి అక్కడి నుండి కొంతమంది పారిపోగా మిగిలిన 15 మందిని అదుపులోకి తీసుకున్నామని, వీరిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామని అన్నారు. మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు శాంతియుతంగా జీవించాలని ఎస్ ఐ జి పుల్లారావు అన్నారు.

# విషాద ఘటనలపై వైసీపీ రాజకీయం

## - విపత్కర పరిస్థితుల్లోనూ విషం చిమ్ముతున్నారు
## - ప్రతి విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొన్న కూటమి ప్రభుత్వం
## - జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రకో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట నవంబర్ 2 లక్ష్యం న్యూస్**

విపత్తులను, ప్రకృతి వైపరీత్యాలను, ప్రమాదాలను సైతం రాజకీయాలకు వాడుకోవడం, తద్వారా లబ్ధి పొందాలని చూడడం వైసీపీకి అలవాటుగా మారిందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఒక ప్రమాదం జరిగినప్పుడు బాధితులను ఆదుకోని, కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవాల్సి ఉండగా ప్రతి విషయాన్ని రాజకీయం చేయటానికి , ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వైసీపీ ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీకావేరి బస్సు ప్రమాదం, కాశిబుగ్గ తొక్కిసలాటలో ఈ రెండింటిలో ప్రభుత్వ తప్పిదం లేకపోయినా వైసీపీ శవరాజకీయాలు చేయడం దారుణమన్నారు.

### ఏ ప్రమాదం జరిగినా వైసీపీ దుష్ప్రచారం

కర్నూలు బస్సు ప్రమాదం జరిగినా, కాశిబుగ్గ తొక్కిసలాట ఘటనపై తప్పుడు ప్రచారాలకు దిగడం, ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినేలా మాట్లాడటం, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించటం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని బాలాజి పేర్కొన్నారు. గతంలో ప్రకృతి విపత్తులు, హింసాకాండలు జరిగినా బాధితులను పరామర్శించని వైసీపీ అధినేత జగన్ ఇప్పుడు పరామర్శ పేరుతో రాజకీయాలు చేయడం ప్రజల హితం కోసం కాదన్న విషయం స్పష్టమవుతోందన్నారు. తప్పుడు ప్రచారం ఆధారంగా రాజకీయ లబ్ధి పొందాలనుకునే వైసీపీ సమాజానికి అత్యంత ప్రమాదకరంగా మారిందని విమర్శించారు. వైసీపీ ఎన్ని రకాల తప్పుడు ప్రచారాలకు పాల్పడ్డా ప్రజలు నమ్మరన్నారు. ప్రకృతి విపత్తులు, ప్రమాదాల సమయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి. ప్రాణాలు కాపాడేందుకు.. భయపడేవారికి ధైర్యం ఇచ్చేందుకు వెంటనే రంగంలోకి దిగిందన్న విషయాన్ని వైసీపీ పెద్దలు గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం!

## నేడు మాచర్ల తహశీల్దార్ కార్యాలయంలో 'ప్రజా వేదిక' నిర్వహణ



**మాచర్ల రూరల్: (లక్ష్యం న్యూస్)**

మాచర్ల పట్టణ, గ్రామీణ ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం (సోమవారం) స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కిరణ్ తెలిపారు.ప్రజలు తమ సమస్యలపై ఇచ్చే వినతులను వెంటనే స్వీకరించి, వాటిని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేందుకు ఈ వేదిక ఉపకరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ' ఆయన మాట్లాడారు.

**సమస్యలను ఆలస్యం చేయకుండా...**

ప్రజా వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను తక్షణం పరిశీలించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో నిర్ణీత గడువులోపు పరిష్కరిస్తామని తహశీల్దార్ కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత సమస్యలు, భూ వివాదాలు, పౌర సరఫరాలు, పెన్షన్ల వంటి అంశాలపై ప్రజలు దృష్టి సారించవచ్చని ఆయన తెలిపారు. గతంలో మాదిరిగా సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా, నాణ్యమైన పరిష్కారం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

**నిర్లక్ష్యం వహించవద్దు:**

పట్టణంలోని వివిధ కాలనీలు, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు నేరుగా కార్యాలయానికి వచ్చి, తమ ఫిర్యాదులను లిఖితపూర్వకంగా అందజేయాలని సూచించారు

# ఎల్ఐసి డివిజన్ కౌన్సిల్ సమావేశం




**విజయపురి సౌత్ : నవంబర్ 02 ఆదివారం ( లక్ష్యం న్యూస్ )**

లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, మచిలీపట్నం డివిజన్ కౌన్సిల్ ఈసి సమావేశం నాగార్జున సాగర్ లో ఆదివారం జరిగింది. ముందు గా దివంగత నాయకులు స్టాలిన్ బాబు, సోమయ్య కు సభ నివాళులు అర్పించారు. స్టాలిన్ బాబు ఏజెంట్స్ సమస్యలు, ప్రజాసమస్యల పరిష్కారం కొరకు జనంలో నాడయాడిన వ్యక్తి అలిండియా సెక్రటరీ జనరల్ మార్కొండయ్య పేర్కొన్నారు. సభకు డివిజన్ ప్రెసిడెంట్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. వైస్ ప్రెసిడెంట్ హ నాగేశ్వరావు, జోనల్ ప్రెసిడెంట్ కే. వేణుగోపాల్ రెడ్డి, డివిజన్ జనరల్ సెక్రటరీ, రవీంద్ర రెడ్డి, డివిజన్ జనరల్ కోశాధికారి జగన్నాధం, డివిజన్ రెసిడెన్సీ సెక్రటరీ యస్ రఘు, ఆల్ ఇండియా ఈసి మెంబెర్ రామచంద్ర రావు, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అలిమియా, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరుతి, గుంటూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, మరియు ఈజె ప్రకాష్ గురజాల అధ్యక్షులు మునీశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కమిషన్ తగ్గింపు విషయంగా దేశావ్యాప్తంగా యూనియన్ పోరాటం పై సవివరణ జరిగింది. బ్రాంచిలలో సిబ్బంది కొరత, వివిధ బ్రాంచ్ ల్లో కొనసాగుతున్న నియంతృత్వ పోకడలను యూనియన్ సమూలంగా అణచివేస్తోందని నాయకులు పేర్కొన్నారు.తీర్ గ్రాట్యూటీ పెంపు, గ్రూప్ ఇన్సూరెన్స్ పెంపు, స్థానిక బ్రాంచ్ సమస్యలు పరిష్కారం, ఒంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమం లో అన్నీ బ్రాంచ్ నాయకులు ఏజెంట్లు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని వడ్లమూడి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

## ప్రధాన రహదారులపై పార్కింగ్‌కు 'తాళం'!

# మాచర్లలో ట్రాఫిక్ కష్టాలకు చెక్

### సీఐ వెంకటరమణ గట్టి హెచ్చరిక



**మాచర్ల రూరల్ (లక్ష్యం న్యూస్)**

పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఇష్టానుసారంగా వాహనాలను పార్క్ చేసి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మాచర్ల అర్బన్ సీఐ వెంకటరమణ హెచ్చరించారు. పట్టణ ప్రజల ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రంగంలోకి దిగినట్లు ఆయన తెలిపారు.

**ప్రత్యేక డ్రైవ్‌లో ద్విచక్ర వాహనాల తరలింపు:**

రహదారులపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడం వల్ల వాహనదారులు, పాదచారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆదివారం పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ముఖ్యంగా రద్దీ ప్రాంతాలైన పార్క్ సెంటర్, మార్కెట్ సెంటర్, బస్టాండ్ కూడలి వంటి ముఖ్య రహదారుల వెంట పార్క్ చేసిన పలు ద్విచక్ర వాహనాలను ప్రత్యేక వ్యాన్‌లలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ చర్యతో ప్రధాన కూడళ్లలో పార్కింగ్‌పై తాళం పడినట్లయింది.

**జరిమానాతో పాటు కేసులు:**

పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఐ వెంకటరమణ తెలిపారు. ఇకపై ప్రధాన రహదారుల వెంట, నో-పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపకుండా వాహనదారులు సహకరించాలని ఆయన కోరారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ రోడ్డుపై పార్క్ చేసే వాహనాలను స్టేషన్‌కు తరలించడంతో పాటు, భారీ జరిమానాలు విధించడం జరుగుతుందని, నిబంధనలను అతిక్రమించిన వారిపై కేసులు కూడా నమోదు చేస్తామని సీఐ స్పష్టం చేశారు.ఇకపై కఠినంగా అమలు: పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ ఇక నుంచి కఠినంగా అమలు చేస్తామని, ట్రాఫిక్ జామ్‌లు లేకుండా చూసే బాధ్యత పోలీసులదేనని ఆయన నొక్కి చెప్పారు. పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాల్లోనే వాహనాలను నిలపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కార్తీకమాసంలో శివ స్వామి పూజ చేసిన సద్దిలో పాల్గొనిసద్దిలో పాల్గొనటం చాలా సంతోషం: శ్రీనివాస్ రెడ్డి




**చెరుకుపల్లి నవంబర్ 2 ( లక్ష్యం న్యూస్):-**

చెరుకుపల్లి మండలం లోని గూడవల్లి గ్రామంలో రేపల్లె నియోజకవర్గ సంస్కృతిక విభాగ అధ్యక్షుడు వీరంకి వెంకట శివ గౌడ్ ఆధ్వర్యంలో మాతృశ్రీ సూరమ్మ తల్లి శివకేశవాల వద్ద జరుగుతున్న మాల ధరించిన స్వాములకు జరుగుతున్న సద్ది కార్యక్రమంలో భాగంగా ఆదివారం పదమూడవ రోజున బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పిట్టు శ్రీనివాస రెడ్డి రాంబోట్లవారి పాలెం తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్ల రాఘవా రెడ్డి యూనిట్ ఇంచార్జ్ పిట్టు జనార్ధన్ రెడ్డి గ్రామ జనరల్ సెక్రటరీ జన్ని పూర్ణ కుమార్ సాయి స్వామి, అలుమోలు గోపి ప్రసాద్ రెడ్డి పిట్టు శివ చంద్ర శేఖర్ రెడ్డి మరియు తదితరులు పాలొగొన్నారు శివాలయం లో గత మూడు సంవత్సరాలుగా స్వాములకు చది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వీరంకి వెంకట శివ ని ఇది చాలా గొప్ప పని అని కార్తీకమాసం లో స్వాములకు ఇలా ఎర్పాటు చేయడం వారికీ వారి ఊరికి చాలా మంచిది అని అభినందించారు

# నరసరావుపేటలో మహిళల ఉత్సాహం

**ఇండియా-సౌత్ ఆఫ్రికా ఉమెన్స్ వరల్డ్ కప్ ఫైనల్‌ను వీక్షించేందుకు థియేటర్ స్క్రీన్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**





**నరసరావుపేట నవంబర్ 02 (లక్ష్యం న్యూస్)::**

ICC మహిళల క్రికెట్ వరల్డ్ కప్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో భారత్‌ను దక్షిణాఫ్రికాపై విజయం సాధించలని మొత్తం దేశం ఆసక్తిగా ఉన్న తరుణంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు థియేటర్స్ స్క్రీన్ ఏర్పాటు చేసి మహిళలను ఉత్సాహపరిచారు. ఆదివారం ఈ కార్యక్రమం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని మహిళలతో పాటు మహిళల క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ని వీక్షించారు. నియోజకవర్గంలో మహిళలు అసాధారణ ఉత్సాహంతో మ్యాచ్‌ను తిలకించారు. వారికి టీ, స్నాక్స్ వంటి అల్పాహారాన్ని అందించారు..డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ మహిళల క్రికెట్ భారతదేశంలో కేవలం ఆట మాత్రమే కాదు, సాధికారతకు చిహ్నం. ఈ వరల్డ్ కప్ విజయం మా మహిళలకు మరింత శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుంది. నరసరావుపేటలో మా మహాశక్తి మహిళలు, వీర మహిళలు కలిసి ఈ మ్యాచ్‌ను తిలకించడం ద్వారా ఐక్యతను చాటుకున్నారు అని అన్నారు.

# గుడిశ వారి వివాహ కార్యక్రమం లో డాక్టర్ భార్గవరెడ్డి..





ముప్పాళ్ళ,నవంబర్ 2(లక్ష్యం న్యూస్): ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన గుడిశ కోటిరెడ్డి మహాలక్ష్మిల కుమార్తె అపర్ణ వివాహ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి...ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కేరింతలు కొట్టిన క్రీడాభిమానం

**మాచర్ల : నవంబర్ 02 ఆదివారం ( లక్ష్యం న్యూస్ )**

కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు ఆదివారం స్థానిక మానుకొండ కళ్యాణ మండపంలో భారత్, దక్షిణాఫ్రికా మహిళల వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లైవ్ టెలికాస్ట్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా భారీ ఎల్ఈడి టీవీ ఏర్పాటు చేసి, వరల్డ్ కప్ లైవ్ టెలికాస్ట్ చేయడంతో పట్టణంలోని క్రీడా ప్రేమికులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని, క్రికెట్ లైవ్ టెలికాస్ట్ ను తిలకించి, హర్షం వ్యక్తం చేశారు. అలానే, మహిళలను క్రీడావంతులుగా తీర్చిదిద్దేందుకు, ప్రతి ఒక్కరిలో క్రీడాభిమానాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. పురుషులతో పాటు మహిళలు క్రీడల్లో రాణిస్తేనేక్రీడా స్ఫూర్తి, సమానత్వం వెల్లివిరుస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.





# భారత మహిళల జట్టు విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రత్యేక వీక్షణ ఏర్పాట్లు

**-మాజీ మంత్రి ,ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచనమేరకు క్యాంపు కార్యాలయంలో మహిళలు ఫైనల్ మ్యాచ్ వీక్షించేలా భారీ ఎల్.ఈ.డీ స్క్రీన్ ఏర్పాటు చేసిన కూటమినేతలు.**

చిలకలూరిపేట నవంబర్ 2 లక్ష్యం న్యూస్

మహిళల ప్రపంచ కప్ లో ఉత్తమ ప్రదర్శనతో భారత జట్టు ఫైనల్ కు చేరిన శుభసందర్భాన్ని పురస్కరించుకొని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో పట్టణంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఫైనల్ మ్యాచ్ వీక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. దక్షిణాఫ్రికాతో జరిగే ఫైనల్ మ్యాచ్ ను వీక్షించడానికి భారీ ఎల్.ఈ.డీ స్క్రీన్ తో పాటు, సౌకర్యవంతమైన కుర్చీలు, తాగునీరు ఏర్పాటు చేయడం జరిగింది. భారతమాత వారసురాళ్లైన మన దేశపు ఆడపడుచులు తలుచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ లేదు. వారి శక్తియుక్తులు.. ధైర్యసాహసాలు.. ఓర్పు..నేర్పులు దేశాన్ని ప్రగతిపథంలో నిలుపుతున్నాయనే చెప్పాలి.

**భారత మహిళల జట్టుకు విజయాభినందనలు...**

మన దేశ గౌరవాన్ని, కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పేలా భారత మహిళల క్రికెట్ జట్టు సభ్యులు చేస్తున్న పోరాటం, వారి పట్టుదల, ప్రతిభలకు హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. వారు తమ విజయయాత్రను ముగింపు దశకు చేర్చిన ఈ తరుణం ప్రతి భారతీయుడికి ఎంతో ప్రత్యేకం. ఫైనల్ మ్యాచ్ లో వారు దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించి దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా మాజీమంత్రి ప్రత్తిపాటి, కూటమినేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి



మద్దుమాల రవి, కొండా వీరయ్య, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు అనిత బాయి, పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి సుజాత, కౌన్సిలర్లు కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, కంచర్ల కరుణా, నజీమా బేగం మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు

# కోటప్పకొండలో పద్మశాలీయ సంక్షేమ సంఘం తృతీయ వార్షికోత్సవం

**- వైభవంగా కార్తీక మాస వన సమారాధన**

**- ముఖ్యఅతిధిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

నరసరావుపేట నవంబర్ 02 (లక్ష్యం న్యూస్)::

నరసరావుపేట మండలం కోటప్పకొండలో పద్మశాలీయా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తృతీయ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. కార్తీక మాసంలో భాగంగా నిర్వహించిన వన సమారాధన కార్యక్రమం భక్తిభావంతో, సాంస్కృతిక వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పద్మశాలీ సముదాయ సంక్షేమం, కార్తీక మాస వన పూజా ప్రాముఖ్యతల గురించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. అయన మాట్లాడుతూ కార్తీక మాస వన సమారాధన యొక్క ఆధ్యాత్మిక, సామాజిక ప్రాముఖ్యతను వివరించారు. "కార్తీక మాసం హిందూ సంప్రదాయంలో పవిత్ర మాసంగా పరిగణించబడుతుంది. ఈ మాసంలో వన (తులసి) సమారాధన చేయడం వల్ల భక్తులకు మానసిక శాంతి, ఆరోగ్యం, సమృద్ధి ప్రాప్తిస్తాయి. మన పద్మశాలీ సముదాయం ఈ ఆచారాలను గట్టిగా పాటిస్తూ, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలి. వన పూజ ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుంది" అని ఆయన అన్నారు. ఈ సమారాధన సముదాయంలో ఐక్యతను పెంచుతూ, యువతకు మార్గదర్శకంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

పద్మశాలీ సముదాయ సంక్షేమం గురించి మాట్లాడుతూ పద్మశాలీలు మన రాష్ట్రంలో ప్రధానంగా వస్త్ర పరిశ్రమలో, వ్యవసాయంలో, చిన్న తరహా వ్యాపారాల్లో నిమగ్నమై ఉన్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ స్కీములు అమలు చేస్తోంది. నేను ఎమ్మెల్యేగా, మీ సమస్యలకు స్పందించి, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల్లో మెరుగుదలకు కృషి చేస్తాను. సంఘం ఇటువంటి



కార్యక్రమాల ద్వారా సముదాయ ఐక్యతను బలోపేతం చేయాలి" అని సూచించారు. సముదాయ సభ్యులు ఈ అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని, ప్రభుత్వ పథకాల గురించి అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు, సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు. వన సమారాధనతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసాద వితరణ కూడా జరిగాయి.

### విజయవంతంగా నిర్వహించబడిన

# మోడల్ స్కూల్ విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్(పారిశ్రామిక పర్యటన)

**నరసరావుపేట రొంపిచర్ల మండలం నవంబర్ 02 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం, విప్పర్ల రెడ్డి పాలెం గ్రామంలో ఉన్న పీ.ఎం.శ్రీ.ఏ.పి. మోడల్ స్కూల్ నందు పి.ఎం.శ్రీ. (కేంద్ర ప్రభుత్వం) మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విద్యార్థులు సమీపంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్యాంకు బ్రాంచ్ ని సందర్శించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బి.రవినాయక్ ఇటువంటి పారిశ్రామిక పర్యటనల వల్ల విద్యార్థులకు ఎంతగానో మేలు జరుగుతుందని తెలియజేశారు. ఒక సంస్థ నిర్వహించడానికి కావలసిన యంత్ర పరికరాల గురించి, ఉద్యోగులు వారి మధ్య పరస్పర సహకారాన్ని గురించి, బ్యాంకులో జరిగే ఆర్థిక లావాదేవీల గురించి,పొదుపు అవసరాల గురించి,బ్యాంకు వారుఇచ్చే ఋణాలు వ్యక్తులకు ఏ విధంగా



ఉపయోగపడుతున్నాయి,తదితర అంశాలను ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులు పుస్తకాలలో చదవడం కంటే, దగ్గరగా చూసి,అనుభవం ద్వారా తెలుసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని, బ్యాంకులోని వివిధ అధికారుల కర్తవ్యాల గురించి తెలుసుకొని భవిష్యత్తులో వారు




అటువంటి ఉద్యోగాన్ని సాధించాలని ఆశయాన్ని పొందుతారని తెలియజేశారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం...

**జన చైతన్య గ్రూప్ అధినేత మాదల చైతన్య**

**గుంటూరు నవంబర్ రెండు లక్ష్యం ప్రతినిధి**

తన తల్లి గారైన మాదల జయశ్రీ గారి పేరుతో నిర్వహిస్తున్న మాదల జయశ్రీ మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీనియర్ క్రికెట్ టోర్నమెంట్ ను ట్రస్ట్ చైర్మన్ మరియు జన చైతన్య గ్రూప్ అధినేత మాదల చైతన్య ప్రారంభించారు. ఆదివారం పోలీస్ పరేడ్ మైదానంలో మాదల చైతన్య టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకుని, కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారుల,క్రికెట్ అభిమానులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భముగా చైతన్య గ్రూప్ అధినేత మాదల చైతన్య మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన మొదటి,ద్వితీయ బహుమతులను మాదల జయ శ్రీ మెమోరియల్ నుండి అందిస్తున్నట్లు జన చైతన్య గ్రూప్ అధినేత మాదల చైతన్య పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్ లో గుంటూరు , కృష్ణ జిల్లాల నుంచి ప్రభుత్వ ఉద్యోగులు,పోలీస్ డెయిపాట్మెంట్, ప్రైవేట్ ఉద్యోగులు,బ్యాంక్ ఉద్యోగులు



పాల్గొనటం అభినందనీయమన్నారు.గెలుపోటములను పక్కనపెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం,ఓడితే నిరాశ పడకూడదు అన్నారు.యువకులు శారీరక దృఢత్వం కోసం ఆటలు ఆడాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడ తాయని తద్వారా యువత ఆరోగ్యంగా ఉంటారని యువత క్రీడలపై దృష్టి సారించాలన్నారు. క్రీడల్లో యువత రాణించి రాష్ట్రానికి




దేశానికి పేరు తీసుకురావాలన్నారు.ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు.క్రీడలు మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు.కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు.టోర్నమెంట్ లో 12 క్రికెట్ టీం తో,వారంతా విరామం రోజులైనా శని,ఆదివారం లలో రెండు నెలలపాటు నిర్వహించనున్నారు




# బాపట్ల జిల్లా బీచ్ లకు భక్తులను, పర్యాటకులను అనుమతి లేదు..

-బాపట్ల డిఎస్పి రామాంజనేయులు

**బాపట్ల రూరల్ నవంబర్ 2 ( లక్ష్యం న్యూస్లక్ష్యం న్యూస్లక్ష్యం న్యూస్ )**

బాపట్ల సూర్యలంక, పాండురంగపురం సముద్ర తీరాలను భక్తులను, పర్యాటకులను అనుమతించడం లేదని ఆదివారం బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ నందు ప్రెస్ మీట్ లో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు తెలిపారు. సోమవారం, మంగళవారం రెండు రోజులు పర్యాటకులకు బీచ్ కి అనుమతి లేదు. వాతావరణం అనుకూలించకపోవడంతో సంబంధిత మత్స్యశాఖ,రెవెన్యూ శాఖ, ఆదేశాలతో ఇటువంటి నిర్ణయం తీసుకున్నామని తీరంకు ఎప్పుడు అనుమతిస్తామనేది వాతావరణంలో మార్పులు అనుకూలంగా వచ్చిన తర్వాత ప్రకటిస్తామన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
సోమవారం 3-11-2025

# డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

**పెదకాకాని నవంబర్ 2. లక్ష్యం న్యూస్:**

పెదకాకాని గ్రామం లోని యువజన నగర్ లూధర్ గిరి ఏరియాలో 52 లక్షలు %జూ=% నిధులుతో డా :బి. ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఆదివారం సాయంత్రం కేంద్రమంత్రివర్యులు డ్రాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చేతులు మీదగా శంకుస్థాపన జరిగింది. ఈ సందర్బంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ కేంద్రమంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సహాయ సహకారంతో విదేశాలలో వున్న తెలుగువారు అయినా అనిల్ రెడ్డి కంపెనీ నుండి 52 లక్షలు నిధులు తో ఈ ప్రాంత వాసులకి దశబ్దాల కాలం నాటి కల అయినా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన చేయటం జరిగింది తెలిపారు. అభివృద్ధి అంటేనే బడుగు బలహీన వర్గాలకి తెలుగుదేశం అని. ఎన్నో ఇబ్బందులు ఉన్నా అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని. ఈ ఏరియాలో గోడ కూలి చనిపోయిన ఇద్దరు చిన్నారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2 లక్షలు ఎక్స్ గ్రేషియా, తల్లికి వదనం ద్వారా 325 మంది పిల్లలుల తల్లులకు ఒక్కొక్కరికి



13 వేల రూపాయలు చొప్పున ఏకౌంటూ లో నగదును పంపిణీ చేశామని అన్నారు. కూటమి ప్రభుత్వ అధికారులు వచ్చిన తర్వాత పెదకాకాని గ్రామంలో 1.50 కోటి రూపాయలుతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాము అని.మరో 3.50 కోట్లుతో వెనిగండ్ల కు రహదారిని నిర్మిస్తున్నామని తెలిపారు. లోదర్ గిరి కాలనీలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాలుకు సహాయ సహకార అందించిన కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ కు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.కేంద్రమంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పేదవారికి పనులు లేకుండా చాలా ఇబ్బంది పడ్డారని.ఈ కూటమి ప్రభుత్వం వచ్చినాక అందరికీ పనులు ఉంటున్నాయని.చదువుకున్న పిల్లలు విదేశాలకు ఉద్యోగం కోసం వెళ్లకుండా ఈ రాష్ట్రంలో అనేక పరిశ్రమలు తీసుకొని వచ్చి వారికీ ఉద్యోగం అవకాశాలు కల్పిస్తున్నామని. అనేక కంపెనీలతో ఒప్పందాలు కుదిరించుకున్నాయని తెలిపారు . తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత గుంటూరు జనరల్ హాస్పిటల్ ఇప్పటికీ 84 కోట్లతో ఆధునికరణ తో అభివృద్ధి చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం మీద నా మీద ఉన్న నమ్మకంతో విదేశాల్లో స్థిరపడి అనేక కంపెనీలు తెలుగు వారి సౌజన్యంతో అనిల్ రెడ్డి కంపెనీ (%జచీ=%)నుండి కొన్ని నిధులు ఇచ్చి ఈ ప్రాంత అభివృద్ధి చేయాలని ప్రోత్సహించిన అనిల్ రెడ్డికిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులు, అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 75 తాళ్లూరులో చేతబడి కలకలం

**పెదకూరపాడు,( లక్ష్యం న్యూస్లక్ష్యం న్యూస్ )**

– అన్నదమ్ముల ఇళ్లముందు నాటు కోడిగుడ్లు, నిమ్మకాయలు, మహిళ తలవెంట్రుకలు, పసుపు కుంకుమలతో ఉంచిన గుర్తు తెలియని వ్యక్తులు.. పెదకూరపాడు,నవంబర్ 2(లక్ష్యం న్యూస్): పల్నాడుజిల్లా పెదకూరపాడు నియోజకవర్గం 75 తాళ్లూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో చేతబడి కలకలం రేగింది. బాధితులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్సీ కాలనీకి చెందిన కొచ్చర్ల శ్రీనివాసరావు, డేవిడ్ కుమార్ ఇద్దరు అన్నదమ్ములు కూలి పనులు చేస్తూ జీవిస్తూ ఉంటారు. ఈ క్రమంలో శనివారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇరువురు ఇళ్ళ మెట్ల మీద తల వెంట్రుకలు, నాటు కోడిగుడ్లు, నిమ్మకాయలు, పసుపు కుంకుమతో కూడిన పరికరాలు ఆదివారం తెల్లారుజామను గుర్తించారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురై ఇంటి నుంచి బయటకు రాకుండా ఉండటంతో స్థానికులు గుర్తుతెలియని వ్యక్తులు చేతబడి చేసి ఉంటారంటూ చర్చించుకుంటున్నారు.



# జరుగుల ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరావు

**నాదెండ్ల నవంబర్ 2 లక్ష్యం న్యూస్**

మండలంలోని కనపర్రు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు జరుగుల శ్రీనివాసరావు తండ్రి జరుగుల పెద్ద ఆంజనేయులు అనారోగ్యం కారణాలతో గత 15 రోజుల క్రితం మరణించారు ఆదివారం కనపర్రు గ్రామంలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆంజనేయులు చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, నాదెండ్ల, గణపవరం సొసైటీ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు, పెంట్యాల శేషయ్య, పాటిబండ్ల శివరామకృష్ణ ప్రసాద్ బాబు, కమ్మ సీతయ్య, డిస్ట్రిబ్యూటర్ కమిటీ మాజీ చైర్మన్ వజ్జ సింగయ్య, గుర్రం నాగపుర్ణ చంద్రరావు, తదితరులు ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల లక్ష్యం



**రాజుపాలెం-( లక్ష్యం న్యూస్ )**

గవర్నమెంట్ మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మండలం లోని పెద్ద నెమలి పూరి, శ్రీనివాస నగర్ గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పాల్గొన్నారుముందుగా శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన అపస్మృతిలో అసువులు బాసిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేపురి శ్రీనివాసరావు, మాజీ సర్పంచి బండి కోఠినగిరెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేతివృత్తులకు 'ఆధునిక' భరోసా

- నేటి (నవంబర్ 3) నుంచి 34 బీసీ కార్పొరేషన్ల చైర్మన్లతో ఆత్మీయ సమావేశాలు
- మంత్రి సవిత ఆధ్వర్యంలో మూడ్రోజుల పాటు నిర్వహణ
- విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో...
- కుల, చేతివృత్తుదారులకు గౌరవ ప్రదమైన జీవనమే కూటమి లక్ష్యం
- ఆధునిక పరికరాలతో కుల, చేతివృత్తులకు ఊతమిచ్చేలా ప్రణాళికలు
- జనాభా దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధుల కేటాయింపుపైనా చర్చ
- చైర్మన్లు, డైరెక్టర్ల విధులు, బాధ్యతల రూపకల్పనపై నిర్ణయం

**అమరావతి : లక్ష్యం న్యూస్**

మారుతున్న అభిరుచులకు అనుగుణంగా కుల, చేతివృత్తులకు ఆధునిక హంగులు సమకూర్చుతూ, చేతివృత్తుదారులకు గౌరవప్రదమైన జీవనంతో కూడిన ఆర్థిక భరోసా కల్పించే దిశగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రతి కుటుంబం నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దాలనే లక్ష్యంలో భాగంగా ఆదరణ 3.0తో పాటు స్వయం ఉపాధి పథకాల కింద కుల, చేతివృత్తిదారులకు అత్యాధునిక పరికరాలు అందించాలని యోచిస్తోంది. దీర్ఘకాలిక ఉపాధి అందించాలనే సంకల్పంతో ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనిలో భాగంగా బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ కులాల కార్పొరేషన్ చైర్మన్లతో సోమవారం నుంచి మూడ్రోజుల పాటు ఆత్మీయ సమావేశాలకు శ్రీకారం చుట్టింది. ఈ సమావేశాల్లో ఆయా చేతివృత్తిదారులకు ఎటువంటి ఆధునిక పరికరాలు అందించాలనే విషయమై ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కుల సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత భేటీ కానున్నారు. సోమ, మంగళ, బుధవారాల్లో విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఈ సమావేశాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా కార్పొరేషన్ల పాలకమండళ్ల సభ్యులకు, కుల సంఘ పెద్దలకు సమాచారమందించారు. రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ కులాలకు చెందిన 57 కార్పొరేషన్లు ఉన్నాయి. వాటిలో 34 కార్పొరేషన్లకు పాలక మండళ్లను కూటమి ప్రభుత్వం నియమించింది. త్వరలో మిగిలిన పాలక మండళ్లను సైతం నియమించే ప్రక్రియ ఇప్పటికే చేపట్టింది. అత్యాధునిక పరికరాలతో శాశ్వత ఉపాధిముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు పెద్దపీట వేస్తూ వస్తున్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాల కోసం సబ్సిడీ రుణాలు అందజేయడంతో పాటు ఆదరణ పథకాన్ని కూడా అమలు చేశారు. చేతివృత్తిదారులకు, కులవృత్తిదారులకు అవసరమైన పరికరాలను అందజేశారు. 2019 ఎన్నికల తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం సబ్సిడీ రుణాలు, ఆదరణ పథకాన్ని నిలిపేసింది. అదే సమయంలో వచ్చిన కోవిడ్ కూడా కులవృత్తులు, చేతివృత్తులపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో వివిధ ఆయా వృత్తులపై ఆధారపడిన బీసీల జీవనం నరకప్రాయంగా మారింది. రోజులు గడవడమే భారంగా మారింది. ఈ సమయంలో నాలుగో పర్యాయం అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు గౌరవ ప్రదమైన జీవనంతో పాటు శాశ్వత ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయసాగారు. తూతూ మంత్రంగా పరికరాలు అందజేసి చేతులు దులుపుకోకూడదని నిర్ణయించారు. ఆధునిక పోటీ ప్రపంచంలో కుల, చేతివృత్తుదారులు నిలదొక్కుకునేలా అత్యాధునిక పరికరాలు అందజేయాలని ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా సబ్సిడీ రుణాలు అందజేయడంతో పాటు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుడుతున్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే ఏవిధమైన పరికరాలు కావాలో క్షేత్రస్థాయిలో నేరుగా లబ్ధిదారుల నుంచే వివరాలు సేకరించారు. విజయవాడలో నిర్వహించే ఆత్మీయ సమావేశంలో కార్పొరేషన్ల చైర్మన్లు, డెరెక్టర్లు, కుల సంఘాల పెద్దల నుంచి కూడా అభిప్రాయాలు తెలుసుకోనున్నారు. ఆయా కార్పొరేషన్లకు జనాభా ధామాషా ప్రకారం ఎంతమేర నిధులు కేటాయింపుపైనా ఈ సమావేశంలో చర్చించనున్నారు. చైర్మన్ల బాధ్యతలు, విధులు వంటి విధానాల రూపకల్పనపైనా నిర్ణయం తీసుకోనున్నారు.

**మొదటిరోజు 10 కార్పొరేషన్ చైర్మన్లతో...**

సోమవారం మూడ్రోజుల పాటు విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారు. మొదటి రోజు ఆత్మీయ సమావేశానికి 10 కార్పొరేషన్ చైర్మన్లను, డైరెక్టర్లను, ఆయా కుల సంఘాల పెద్దలను బీసీ సంక్షేమశాఖ అధికారులు ఆహ్వానించారు. శెట్టి బలిజ, కళింగ, కురుబ/కురుమ, పద్మశాలి, నగరాలు, గవర, వన్యకులక్షేత్ర, కుమ్మరి శాలివాహన, గౌడ, రజక కార్పొరేషన్లకు చెందిన పాలక మండళ్లతో మంత్రి సవిత భేటీ కానున్నారు.

**రెండో రోజున ఏడు పాలక మండళ్లతో...**

రెండో రోజైన మంగళవారం నాయీబ్రాహ్మణ, అగ్నికులక్షత్రియ, వడ్డెర, కొప్పుల వెలమ, వాల్మీకి/బోయ, తూర్పు కాపు/గాజుల కాపు, యాదవ కార్పొరేషన్ పాలక మండళ్లతో మంత్రి సవిత ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు.

**మూడో రోజు 17 పాలక మండళ్లతో...**

చివరిది మూడో రోజైన బుధవారం 17 పాలక మండళ్లతో మంత్రి సవిత భేటీ కానున్నారు. ఈ సమావేశానికి



అరెకాటికా, ముదలియార్, కృష్ణ బలిజ / పూసల, కురాకుల / పొందార, కుంచిటి వక్కలిగ, వీరశైవ లింగాయిత్, దాసరి, బొందిలి, నాగవంశం, పలా-ఏకారి, జంగం, వడ్డేలు, బెస్తా, సగర/ఉప్పర, నూర్ భాషా/దూదేకుల, మస్త్యకర, విశ్వ బ్రాహ్మిణ్ కార్పొరషన్లకు చెందిన చైర్మన్లు, డైరెక్టర్లు, కుల పెద్దలు పాల్గొననున్నారు.

**బీసీల గౌరవప్రదమైన జీవనమే లక్ష్యం**

టీడీపీ ఆవిర్భావం నుంచి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తోంది. అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ బీసీలకు మేలు చేసే పథకాలనే టీడీపీ ప్రభుత్వాలు అమలు చేస్తూ వస్తున్నాయి. ముఖ్యంగా సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించేలా కృషి చేస్తున్నారు. స్వయం ఉపాధి రుణాలు, ఆదరణ పథకాలతో కుల, చేతివృత్తులకు అండగా నిలిచారు. మారుతున్న కాలానుగుణంగా కుల, చేతివృత్తులకు సాంకేతిక అందించేలా అత్యాధునిక పరికరాలను అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. త్వరలో ఏర్పాటు చేయబోయే స్వయం ఉపాధి యూనిట్లు, ఆదరణ 3.0 పథకంలో శాశ్వత ఉపాధి అందజేసేలా ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటికే లబ్ధిదారుల నుంచి ఏ ఆధునిక పరికరాలు కావాలో..? ఇప్పటికే అభిప్రాయాలు సేకరించాం.ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్ల అభిప్రాయాలు తెలుసుకోడానికి మూడ్రోజుల పాటు ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నాం. కార్పొరేషన్లకు నిధులు, విధులు కేటాయింపుపైనా నిర్ణయాలు తీసుకోనున్నాం. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కుల, చేతివృత్తిదారులకు గౌరవప్రదమైన జీవనంతో పాటు ఆర్థిక భరోసా కలించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.ఎస్.సవిత,రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి

# వ్యాయామ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయం: ఎం ఎ ఎం కళాశాలల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు






**నరసరావుపేట నవంబర్ 02 (లక్ష్యం న్యూస్)::**

ధనలక్ష్మి వ్యాయామ కళాశాల లోనీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు ఈ సంవత్సరం నిర్వహించినటువంటి మెగాడీఎస్సీలో సుమారుగా 80 మంది సెలక్షన్స్ లో పిఈటి మరియు పీడీలు ఉద్యోగాలు సాధించారు ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు మాట్లాడుతూ ధనలక్ష్మి వ్యాయామ కాలేజీ లో ఉద్యోగాలు సాధించినటువంటి ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులను వారిని సత్కరించి ఘనంగా సన్మానించారు అలాగే ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో ఇంతమందికి ఉద్యోగాలు రావటం ఎంతో గర్వంగా ఉందని చైర్మన్ రామ శేషగిరిరావు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రావు, మరియు పిడిలు పాల్గొన్నారు.

# జోగి పాపం పండింది

## - మంత్రి అనగాని సత్యప్రసాద్

విషపూరిత నకిలీ మద్యంతో జగన్ పాలనలో వేలాది మంది ప్రాణాలు పోయి.. వారి భార్యల మాంగల్యాలు మంటగలిశాయి. లక్షలాదిమంది ఆరోగ్యాలు గుల్ల అయ్యాయి. జగన్ 'జే' బ్రాండ్ మద్యం ప్రభుత్వ షాపుల్లో అమ్మాడు. జోగి రమేష్ నకిలీ మద్యం తయారు చేయించి బెల్టు షాపులు, ప్రభుత్వ షాపుల్లో అమ్మించాడు. అగ్రిగోల్డ్ భూములు కబ్జా చేశారు. నకిలీ మద్యం సూత్రధారి జోగి రమేష్.. పాత్రధారి అద్దేపల్లి జనార్ధన్ రావు ముఠా. జనార్ధనరావు ఆఫ్రికాకు జంప్ అయ్యే ముందు జోగి రమేష్ ఇంటికి ఎందుకు వెళ్లాడు? జోగిరమేష్ ఇంటికి అద్దేపల్లి జనార్ధనరావు వెళ్లినట్టు సీసీ టీవీ పుటేజ్ రుజువు నిజనిర్ధారణకు బలమైన ఆధారం కాదా? న్యాయస్థానాల్లో సీసీ టీవీ పుటేజ్ కు విలువ వుంటుందిగాని జోగి రమేష్ ప్రమాణాలు, ఒట్టుకు, సవాళ్లకు విలువ ఉండదనేది జగమెరిగిన సత్యం. మాజీ మంత్రికి ఈ కనీస జ్ఞానం కూడా లేదా? లేక ప్రజల్ని వెర్రివాళ్లు అని జగన్ ముఠా భావిస్తోందా? జోగి రమేష్ ప్రలోభాలతోనే 2022 నుండి నకిలీమద్యం తయారీని ప్రారంభించానని అద్దేపల్లి వాంగ్మూలం ఇచ్చింది నిజం కాదా? అతనికి రూ. 3 కోట్లు ఆశ పెట్టింది నిజం కాదా? బాల్యం నుండి ఇద్దరు స్నేహితులనేది నిజం కాదా? ఇలాంటి నిజాలు ఎన్నో ఉన్నా ఇతన్ని జగన్ ఎందుకు పార్టీ నుండి సస్పెండ్ చేయలేదు. తోడు దొంగలు కాబట్టే కదా? జయచంద్రారెడ్డిని తెలుగు దేశం నుండి సస్పెండ్ చేసి చంద్రబాబు ప్రభుత్వం కేసు నమోదు చేసింది. టీడీపీ నకిలీ మద్యానికి ఆస్కారం ఇవ్వదు కాబట్టి సస్పెండ్ చేసి తన నిజాయితీని రుజువు చేసుకుంది. జోగి రమేష్ ను పార్టీ నుండి సస్పెండ్ చేయకపోగా ఎదురుదాడి ఎందుకు చేస్తున్నారు? నేరస్తులపై చర్య తీసుకోవడం కక్ష సాధింపు ఎలా అవుతుంది? కక్ష సాధింపు అని జగన్ ముఠా చేసే కాకి గోలను నమ్మే అమాయకులు కాదు రాష్ట్ర ప్రజలు. నేరస్థులకు కులాలు ఉండవు. వీరు కుల ద్రోహులు కూడా అవుతారు. వేలాది పేదల ప్రాణాలు తీసిన నకిలీ మద్యందారుల్ని అరెస్టు చేసిన సిట్ అధికారుల్ని ప్రజలు అభినందిస్తున్నారు.అనగాని సత్యప్రసాద్రెవెన్యూశాఖా

# కొండవీడు ఘాట్ రోడ్డు మరమ్మతుల కోసం మూసివేత



**యడ్లపాడు నవంబర్2 లక్ష్యం న్యూస్**

మండల పరిధిలోని కొండవీడు ఘాట్ రోడ్డు లో తుపాను కారణంగా కొండచరియలు కూలిన నేపథ్యంలో ఘాట్ రోడ్డు మరమ్మతు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పల్నాడు జిల్లా అటవీ శాఖ అధికారిణి కృష్ణప్రియ ఆదివారం ఘాట్ రోడ్డులో జరుగుతున్న తొలగింపు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంలో ఆమె మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కొండలపై నుంచి ఊటనీటితో పాటు బండరాళ్లు జారే ప్రమాదం ఉన్నదని తెలిపారు.భద్రతా చర్యలలో భాగంగా ప్రస్తుతానికి ఘాట్ రోడ్డు మీద భారీ వాహన రాకపోకలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు.ముందస్తు జాగ్రత్తలో భాగంగా ఆదివారం మరియు సోమవారం రోజుల్లో ఘాట్ రోడ్డు మూసివేస్తున్నామన్నారు.పర్యాటకులు ఈ రెండు రోజుల్లో కొండవీడు దర్శనానికి రావద్దని, పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన తరువాత రాకపోకలను పునఃప్రారంభిస్తామన్నారు.

# ఇంచార్జీల కోసం కసరత్తు

**విజయవాడ, లక్ష్యం న్యూస్**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలోనే ఇక నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులను నియమిస్తారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులున్నారు. అయితే గత ఎన్నికల్లో నాడు మంత్రులుగా ఉన్న వారిని ఎమ్మెల్యేలను నియోజకవర్గాలను మార్చి కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. అయితే అలాంటి నియోజకవర్గాలకు వెళ్లి 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన నేతలు తమకు ఎన్నికల సమయంలో కేటాయించిన కొత్త నియోజకవర్గాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. జగన్ మాట కాదనకుండా కొందరు వెళుతున్నా మనస్ఫూర్తిగా అక్కడ క్యాడర్ తో మమేకం కావడం లేదు. ఈ విషయాలన్నీ వైసీపీ అధినేత దృష్టికి వచ్చినట్లు తెలిసింది. చాలా నియోజకవర్గాల్లో క్యాడర్ కు అందుబాటులో లేకపోవడం, కేవలం తనతో జరిగే సమావేశాలకు మాత్రమే హాజరవుతున్నారని గుర్తించారు. దీంతో క్యాడర్ కూడా అయోమయంలో పడింది. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే ఏడాది ఆరంభంలోనే జరగనున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ కూడా ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభమయింది. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులు యాక్టివ్ గా లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో సరైనోళ్లకు టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉండదు. ఎవరో ఒకరికి సీట్లు కేటాయిస్తే పార్టీ రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. . క్యాడర్ కూడా తమకు స్థానిక సంస్థల్లో అవకాశం దక్కుతుందని భావిస్తేనే యాక్టివ్ గా ఉంటారు. కానీ వారికి ఏ రకమైన హామీ ఇచ్చే నేత చాలా నియోజకవర్గాల్లో లేరు. అందుకే క్యాడర్ కూడా కొంత అయోమయంలో ఉంది. ఈ పరిస్థితుల్లో వైఎస్ జగన్ నవంబరు నెల తొలి వారంలో పార్టీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించారని తెలిసింది. నియోజకవర్గాల ఇన్ ఛార్జులను తిరిగి నియమించే ప్రక్రియను ప్రారంభించనున్నారని చెబుతున్నారు. అప్పుడే క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందని ఆయనకు నివేదికలు అందడంతో నేతలు ఇష్టాయిష్టాలను కనుక్కున్న తర్వాత మాత్రమే వారిని ఇన్ ఛార్జులుగా నియమించాలా? వద్దా? అన్నది నిర్ణయిస్తారన్నది అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

# 5,250 కోట్ల నష్టం

## - 4,794 కిలోమీటర్ల మేరకు రోడ్లు

## - 1.38 లక్షల హెక్టార్లలో పంటలకు నష్టం

విజయవాడ, లక్ష్యం న్యూస్

మొంథా తుఫానుతో కలిగిన నష్టంపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి నివేదిక అందించింది. తుఫాను వలన కలిగిన నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించిన ఏపీ ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. తుఫాను కారణంగా రూ.5,244 కోట్ల మేర నష్టం కలిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. 4,794 కిలోమీటర్ల మేరకు రోడ్లు దెబ్బతిన్నాయని.. . 1.38 లక్షల హెక్టార్లలో పంటలకు నష్టం జరిగిందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర బృందాలను రాష్ట్రానికి పంపించి.. ఏపీకి సాయం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొంథా తుఫాను వణికించింది. ప్రభుత్వం ముందస్తుగా చేపట్టిన చర్యలతో ప్రాణనష్టం లేకుండా బయటపడినప్పటికీ.. భారీగా ఆస్తి నష్టం సంభవించింది. మొంథా తుఫాను నష్టంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక నివేదిక రూపొందించింది. ఈ ప్రాథమిక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఏపీ ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక నివేదిక ప్రకారం మొంథా తుఫాను బీభత్సంతో ఏపీలో రూ.5,244 కోట్ల మేర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోని 249 మండలాలపై తుఫాను ప్రభావం చూపించింది. 1434 గ్రామాలు, 48 పట్టణాలపై మొంథా తుఫాను ప్రభావం పడినట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. మరోవైపు మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం బృందాలను పంపాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ విజ్ఞప్తి చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తక్షణ సాయం చేయాలని సీఎస్ ఈ నివేదికలో కోరారు.మరోవైపు మొంథా తుఫాను కారణంగా 17 శాఖల్లో రూ.5,244 కోట్లు నష్టం వచ్చిందని నివేదికలో పేర్కొన్నారు. తుఫాను కారణంగా161 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైందని.. 4,794 కిలోమీటర్ల మేరకు రహదారులు దెబ్బతిన్నాయని కేంద్రానికి నివేదించారు. 1.38 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని.. సుమారుగా రూ.829 కోట్ల నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఆక్వారంగంలో రూ.514 కోట్ల నష్టం జరిగినట్లు అంచనా వేశారు. నీటిపారుదలశాఖకు రూ.234 కోట్లు, ఉద్యానవన పంటలకు రూ.40 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. అలాగే కరెంట్ స్తంభాలు నేలకూలడం. విద్యుత్ వైర్లు తెగిపోవటం వంటి కారణాలతో విద్యుత్‌శాఖకు రూ.19 కోట్ల నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశారు. అలాగే తుఫాను కారణంగా 23 జిల్లాల 3,045 ఇళ్లు ధ్వంసమయ్యాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.మొంథా తుఫాన్ తదనంతర చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా పంట పొలాలు.. ఎక్కడెక్కడ నీట మునిగాయో గుర్తించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో 24 గంటల్లోగా మొత్తం నీటిని మళ్లించాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారపంటలు నీట మునగడం వల్ల దిగుబడి తగ్గకుండా శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవాలని.. అందుకు అనుగుణంగా తగిన విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మొంథా తుఫాన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్రానికి వెంటనే ప్రాథమిక నివేదిక అందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.అలాగే తుఫాన్ రక్షణ చర్యల్లో అత్యుత్తమంగా పనిచేసిన వారిని సన్మానించాలని అధికారులకు నిర్దేశించారు. ఈ నేపథ్యంలోనే.. అధికారులు ప్రాథమిక నివేదిక రూపొందించి.. కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు.

# కిలోకు 25 రూపాయిల కమిషన్



**తిరుమల, లక్ష్యం న్యూస్**

తిరుమల లడ్డూ వివాదం పెను ప్రకంపనలకు దారితీసింది. ఈ కేసుకు సంబంధించి విచారణ వేగవంతంగా సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో తిరుమల లడ్డు తయారీలో జంతు కొవ్వు వాడారని ఏపీ సీఎం చంద్రబాబు గత ఏడాది జూలైలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అది మొదలు రచ్చ రచ్చ జరిగింది. కోట్లాదిమంది శ్రీవారి భక్తులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ నేతృత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేపడుతున్నారు. గత కొద్దిరోజులుగా విచారణ కొనసాగుతోంది. అయితే ఇటీవల వైవి సుబ్బారెడ్డి సన్నిహితుడు, పీఏ గా భావిస్తున్న వెంకన్న అనే వ్యక్తి అరెస్టయ్యారు. ఆయన అరెస్టు సందర్భంగా ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం రిమాండ్ రిపోర్టులో సంచలన అంశాలను బయటపెట్టింది.వాస్తవానికి టీటీడీ అధ్యక్షుడిగా వైవి సుబ్బారెడ్డి ఉండేవారు. ఈయన జగన్మోహన్ రెడ్డికి స్వయానా బాబాయ్. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈయనను టీటీడీ అధ్యక్షుడిగా నియమించారు. నాలుగేళ్లపాటు ఇదే పదవిలో కొనసాగారు. వైసీపీ అధికారంలోకి వస్తే టీటీడీ అధ్యక్ష పదవి గురించే.. వై వి సుబ్బారెడ్డి కి ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వనట్లు ప్రచారం నడిచింది. అయితే ఏకధాటిగా నాలుగేళ్ల పాటు టీటీడీ అధ్యక్షుడిగా కొనసాగారు వైవి సుబ్బారెడ్డి. ఆ సమయంలో ఆయన పిఏగా అప్పన్న ఉండేవారట. అయితే లడ్డు వివాదం బయటకు వచ్చిన తర్వాత దీనిపై సిబిఐ విచారణ కోరుతూ ఇదే వైవి సుబ్బారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆయన పిటిషన్ తోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించింది సుప్రీంకోర్టు. ఇప్పుడు అదే దర్యాప్తు బృందం వై వి సుబ్బారెడ్డి ప్రధాన అనుచరుడు, పిఏను అరెస్టు చేయడం సంచలనంగా మారింది.రిమాండ్ రిపోర్ట్ లో సంచలన అంశాలు బయటకు వచ్చాయి. వై వి సుబ్బారెడ్డి హయాంలో టీటీడీని వెంకన్న ప్రభావితం చేశారన్నది ప్రధాన అభియోగం. బోలె బాబా సంస్థ టీటీడీకి నెయ్యి సరఫరా చేసేందుకు ముందుకు వచ్చింది. అయితే కిలో కు 25 రూపాయల వరకు కమిషన్ ను వెంకన్న డిమాండ్ చేసినట్లు రిమాండ్ రిపోర్ట్ లో పేర్కొన్నారు. అయితే బోలె బాబా సంస్థ ముందుకు రాకపోవడంతో అధికారులపై ఒత్తిడి తెచ్చి వారికి అవకాశం లేకుండా చేశారట. ప్రీమియర్ ఫుడ్స్ అనే సంస్థకు కాంట్రాక్ట్ ఇప్పించారని.. కమిషన్ ఇచ్చేందుకు ముందుకు రావడంతోనే అలా చేశారని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది దర్యాప్తు బృందం. అయితే ఇలా వచ్చిన సొమ్మును వైవి సుబ్బారెడ్డి కి బదలాయించారని అనుమానం వ్యక్తం

# మహిళా సంఘాలకు సాధికారత దిశగా అడుగులు

**విజయవాడ,లక్ష్యం న్యూస్**

దేశంలోనే అత్యధిక మహిళా పొదుపు సంఘాలు ఉన్న రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కీలక నిర్ణయాలు తీసుకునేలా చర్యలు తీసుకుంటోంది. మహిళా సాధికారత దిశగా కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన అడుగు వేస్తోంది. పొదుపు సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మెప్మా డ్వాక్రా సభ్యుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది. మహిళా సంఘాలకు కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా అత్యాధునిక డిజిటల్ శిక్షణ ఇవ్వనున్నారు. వారికి సులభతరమైన రుణాల మంజూరు చేయనున్నారు. మార్కెటింగ్ కోసం బ్రాండింగ్ రూపొందిస్తారు. సంపూర్ణ పారదర్శకతను అందించే వాట్సప్ సేవలతో ఒక సమగ్ర ప్యాకేజీ సిద్ధం చేశారు. మహిళల వ్యాపారాలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా, వారి ఉత్పత్తులు ఈ-కామర్స్ వేదికలపై అమ్ముడుపోయేలా పథకాలకు రూపకల్పన చేస్తున్నారు. సాధారణంగా స్వయం సహాయక బృందాలు కేవలం పొదుపు, పరస్పర రుణాలు తీసుకోవడంపై దృష్టి పెడతాయి. కొత్త ప్లాన్ ప్రకారం ప్రతి సంఘ సభ్యురాలు తమ వ్యాపార సామర్థ్యాన్ని పెంచుకోవడానికి వీలుగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడే 8 రకాల సేవల్ని మెప్మా అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారు. అందులో అత్యంత ప్రత్యేకమైనది 'ప్రజ్ఞ వర్చువల్ ట్రైనింగ్ అకాడమీ'. ఈ అకాడమీ ద్వారా మహిళా సభ్యులకు డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అత్యంత కీలకమైన అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ మొత్తం 12 రకాల ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల రూపంలో అందుబాటులో ఉంది.21వ శతాబ్దంలో వ్యాపారం చేయాలంటే డిజిటల్ నైపుణ్యాలు చాలా అవసరం. డబ్బును నిర్వహించడం, ఆన్‌లైన్‌లో మార్కెట్ చేయడం, నగదు లావాదేవీల నిర్వహణ వంటి అంశాలపై అవగాహన ఉండాలి. వారు కేవలం చిన్న యూనిట్‌లను నడపడమే కాక, ఆధునిక వ్యాపార ప్రపంచానికి సరితూగేలా తీర్చిదిద్దడం ఈ 'ప్రజ్ఞ' లక్ష్యం. ఈ ఆన్‌లైన్ కోర్సులు పూర్తి చేయడం ద్వారా, సంఘ సభ్యులు స్వయం ఉపాధికి సంబంధించిన 12 రకాల అవకాశాలను అందిపుచ్చుకునే వీలుకలుగుతుంది. శిక్షణతోనే ఈ పథకం ఆగడం లేదు. శిక్షణ పూర్తయిన వెంటనే, మహిళా పారిశ్రామికవేత్తలకు తమ వ్యాపారాలను స్థాపించడానికి వీలుగా బ్యాంకు రుణాలు మంజూరు చేస్తారు. ఈ రుణాలను ఉపయోగించి యూనిట్లు స్థాపించిన మహిళ, కనీసం పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడేలా కార్యక్రమాన్ని రూపొందించారు. అంటే, లక్ష మంది పారిశ్రామికవేత్తలు తయారైతే, వారు ప్రత్యక్షంగా పది లక్షల మందికి ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుంది. మహిళా సంఘాల సభ్యులు తయారు చేసే ఉత్పత్తులకు తరచుగా ఎదురయ్యే అతిపెద్ద సమస్య మార్కెటింగ్. నాణ్యమైన బ్రాండింగ్ లేకపోవడం కూడా ఇబ్బందిగా ఉంటోంది. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు ప్రభుత్వం 'అవని బ్రాండింగ్ మాన్యువల్' అనే ప్రత్యేక విధానాన్ని రూపొందించింది. 'అవని' ద్వారా మెప్మా సభ్యుల ఉత్పత్తులన్నింటికీ ఈ-కామర్స్ వేదికలపై ఒకే రకమైన బ్రాండింగ్, ప్యాకింగ్ విధివిధానాలు రూపొందించారు. ఈ కొత్త విధానం ద్వారా మహిళల ఉత్పత్తులు ఒక ప్రొఫెషనల్ లుక్‌ను సంతరించుకోనున్నాయి. ఇలా చేయడం వల్ల ఆ ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు వస్తుంది. ఒకే రకమైన బ్రాండ్‌తో మార్కెట్‌లోకి వెళ్లడం వల్ల, వినియోగదారుల్లో కూడా ఆ ఉత్పత్తులపై విశ్వాసం పెరుగుతుంది. ఫలితంగా మంచి గుర్తింపు లభిస్తుంది. వ్యాపార ఆలోచనలను పెంపొందించేందుకు 'లైవ్‌లీహుడ్ ప్రమోషన్స్' పేరుతో ఒక ప్రచార పుస్తకాన్ని సైతం ప్రచురించారు. పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాల సభ్యులు సులభంగా ప్రారంభించదగిన వివిధ వ్యాపార ఆలోచనలు ఇందులో ఉంటాయి.ఇప్పటి వరకు ప్రజలకు 'మన మిత్ర వాట్సప్ సేవలను' అందుబాటులో ఉన్నాయి. ఇందులో మహిళా సంఘాలకు కావాల్సిన వివరాలను పొందుపరుస్తున్నారు. ఇదో కీలకమైన మైలురాయిగా మారనుంది. ఈ వాట్సప్ సేవ ద్వారా, సంఘ సభ్యులు తమ వివరాలను ఎప్పుడైనా, ఎక్కడైనా తెలుసుకోవచ్చు. వారి పొదుపు, అప్పు, ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్ వివరాలు, సంఘాల ఆడిట్ నివేదిక వివరాలు కూడా ఈ 'మన మిత్ర' వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. దీనివల్ల పారదర్శకత పెరుగుతుంది. సభ్యుల్లో విశ్వాసం పెరుగుతుంది. తమ ఆర్థిక స్థితిపై పూర్తి అవగాహన ఉండటం వల్ల, మహిళలు తమ వ్యాపార నిర్ణయాలను మరింత పకడ్బందీగా తీసుకోగలరు.ప్రేరణా సఖి, లీప్ పుస్తకంఒక పథకం విజయం సాధించాలంటే, మార్గదర్శకత్వం, స్ఫూర్తి తప్పనిసరి. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రెండు ప్రత్యేక డాక్యుమెంటేషన్ ప్రక్రియలను చేపట్టింది. ఇందులో విజయం సాధించిన వారి వివరాలు, వారి కేస్ స్టడీని చెప్పనున్నారు. ప్రేరణ సఖి వీటి ద్వారా సంఘాల సభ్యుల్లో అత్యున్నత వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళల విజయగాథలను ప్రచురిస్తారు. ఈ విజయగాథలను మిగతా సభ్యులకు చెప్పడం ద్వారా స్ఫూర్తి పొంది, తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోగలరు. లీప్ బుక్ ఈ పుస్తకం ద్వారా జీవనోపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకున్న మహిళల వివరాలు అందజేస్తారు. ఆడిట్ నివేదికలను ఇందులో నమోదు చేస్తారు. ప్రభుత్వం పథకం అమలు తీరును నిరంతరం పర్యవేక్షించడానికి వీలుంటుంది. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, డిజిటల్ శిక్షణ, సాంకేతిక పారదర్శకత, ఈ-కామర్స్‌కు అనుగుణంగా బ్రాండింగ్ , సంస్థాగత శిక్షణ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా, ప్రభుత్వం మహిళా సాధికారతకు కొత్త నిర్వచనాన్ని ఇస్తోంది. దీంతో రానున్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చిత్రాన్ని మార్చగలదని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

# జేసీకి చెక్ దిశగా పావులు!

అనంతపురం, లక్ష్యం న్యూస్

తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పార్టీకి ఇబ్బందిగా మారారు. ఆయనపై అనంతపురం జిల్లా నేతలు కూడా చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. జేసీ ప్రభాకర్ రెడ్డి తీరు వల్ల జిల్లాలో పార్టీకి రాజకీయంగా ఇబ్బందిగా మారుతుందని చెప్పినట్లు సమాచారం. ఆయన తాడిపత్రి నియోజకవర్గంలోనే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ ఆ ప్రభావం జిల్లా పార్టీపై కూడా పడే అవకాశముందని చంద్రబాబు దృష్టికి కొందరు నేతలు తీసుకు వచ్చారు. ఆయనను కట్టడి చేయకుంటే... నోటికి తాళం వేయకుంటే పార్టీ జిల్లాల్లో ఇబ్బందులు పడుతుందని తెలిపారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఇతర నియోజకవర్గాల్లోనూ తలదూరుస్తున్నారని, ఒంగోలు కు వెళ్లి అక్కడ కూడా వివాదానికి కారణమయ్యారని చంద్రబాబు దృష్టికి కొందరు నేతలు తీసుకెళ్లినట్లు తెలిసింది. దీంతో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని పిలిచి త్వరలోనే ఆయనకు తగిన సూచనలు ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విషయంలో జేసీ ప్రభాకర్ రెడ్డి చేస్తున్న విషయాన్ని జిల్లా నేతలు కూడా పెద్దగా పట్టించుకోలేదు. తాడిపత్రి నియోజకవర్గంలోకి ఆయనను అడ్డుకోవడంతో పాటు పలు మార్లు ఆయనపై విమర్శలు చేసినా అది రెండు కుటుంబాల మధ్య జరుగుతున్న వైరంగానే భావించారు. కానీ ఆయన ఇటీవల ఐపీఎస్ అధికారి, ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై చేసిన వ్యాఖ్యలు పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. దీనివల్ల టీడీపీ పై సాధారణ ప్రజల్లో ఒకరకమైన వ్యతిరేకత భావం ఏర్పడుతుందని చంద్రబాబు కు నేతలు చెప్పినట్లు తెలిసింది. . అయితే జేసీ ప్రభాకర్ రెడ్డిని కట్టడిని నేరుగా చేయాలంటే కష్టమేనని భావించిన చంద్రబాబు ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డిని పిలిచి క్లాస్ పీకాలని భావిస్తున్నారు. బహుశ లండన్ పర్యటన నుంచి రాగానే అస్మిత్ రెడ్డిని తన వద్దకు పిలిపించుకుని మాట్లాడాలని చంద్రబాబు భావిస్తున్నారు. మరొకవైపు రోహిత్ కుమార్ చౌదరిని బదిలీ చేయాలని కూడా జేసీ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కానీ రోహిత్ చౌదరి పదవీకాలాన్ని మరో ఏడాది ప్రభుత్వం పొడిగించడం వెనక కూడా జేసీ నోటికి కళ్లెం వేయడానికేనని అంటున్నారు. మరో ఏడాదిపాటు



తాడిపత్రి ఏఎస్పీగా కొనసాగేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా ఎస్పీ కూడా జేసీ ప్రభాకర్ రెడ్డికి అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడం వెనక ఆయనకు కూడా ప్రభుత్వ పెద్దల నుంచి స్పష్టమైన సంకేతాలు వచ్చినట్లేనన్నది తాడిపత్రిలో వినిపిస్తున్న టాక్.

# బస్సు ప్రమాద బూడిదకు డిమాండ్

కర్నూలు, ,లక్ష్యం న్యూస్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కేసముద్రం మండలం ఇంటి కన్నె వద్ద గోల్కొండ ఎక్స్ ప్రెస్ ప్రమాదవశాత్తు పట్టాలు తప్పింది. నాటి ఈ ప్రమాదంలో చాలామంది చనిపోయారు. దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో అత్యంత ఘోరమైన ప్రమాదంగా ఇది నిలిచిపోయింది. ప్రమాదం జరిగిన తర్వాత.. అక్కడ ఆ ప్రాంతం మొత్తం భీతావహంగా మారిపోయింది. ప్రమాదం జరిగిన తర్వాత కొంతమంది వ్యక్తులు అక్కడి మృతహాల మీద బంగారాన్ని తీసుకెళ్లారు. నగదును పట్టుకెళ్ళారు. వాస్తవానికి జరిగిన ప్రమాదంపై ఎంతో కొంత సానుభూతి చూపించాల్సిన చోట.. మనుషులుగా ప్రవర్తించాల్సిన చోట.. చుట్టుపక్కల వారు రాక్షసులుగా మారిపోయారు. అవకాశవాదులుగా రూపాంతరం చెంది.. సాటి మనుషులను చూడకుండా డబ్బు, బంగారం దోచుకున్నారు. అప్పట్లో ఈ సంఘటన సంచలనం సృష్టించింది.ఇక ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా టేకురు ప్రాంతంలో వేమూరి ట్రావెల్స్ కు చెందిన ఓ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 20 మంది దాకా చనిపోయారు. చాలామంది గాయపడ్డారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు బస్సులో ప్రయాణిస్తున్న 20మంది సజీవ దహనమయ్యారు. ఈ ఘటన జరిగిన తర్వాత ఏపీ ప్రభుత్వం నియమించిన దర్యాప్తు బృందం ఈ కేసును విచారిస్తోంది. బస్సులో ఉన్న మాంసపు ముద్దలకు పోస్టుమార్టం నిర్వహించింది. డిఎన్ఏ పరీక్షల ఆధారంగా వారి వారి బంధువులకు వాటిని అప్పగించింది.ఈ ఘటన జరిగిన తర్వాత బస్సు ఉన్న ప్రాంతంలో కొంతమంది ఆటోలో వచ్చి వెళ్తున్నారు. రావడం మాత్రమే కాదు అక్కడ ఉన్న బూడిదను బస్తాలలో ఎత్తుకుపోతున్నారు. దీనికి ప్రధాన కారణం మృత దేహాలు కాలిపోయిన తర్వాత వారు ధరించిన బంగారం, ఇతర ఆభరణాలు అందులో ఉంటాయని వారు భావిస్తున్నారు. ఆ ఆశతోనే ఆ బూడిదలో వెతుకులాట ప్రారంభిస్తున్నారని తెలుస్తోంది. బూడిదను సంచుల్లో తీసుకెళ్లి సమీపంలో ఉన్న ఒక నీటి కుంట వద్ద కడుగుతున్నారు. అయితే ఇందులో కొంతమందికి బంగారం లభించినట్టు తెలుస్తోంది. అయితే దీనికి సంబంధించిన ఫోటోలు.. వీడియోలు సోషల్ మీడియా ద్వారా ప్రముఖంగా ప్రసారం కావడంతో రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.చనిపోయిన వ్యక్తుల మీద సానుభూతి కూడా చూపించకుండా.. బూడిదలో కూడా బంగారాన్ని సేకరించడం దారుణమని కొందరు పేర్కొంటుంటే.. ఇంకొందరేమో ఆ బూడిద ఎలాగైనా వృధాగా పోవాల్సిందే కదా అని వ్యాఖ్యానిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ సంఘటన మనుషుల్లో ఉన్న స్వార్థాన్ని బయటపెడుతోంది

# ఇండియా వరల్డ్ ఛాంపియన్...




భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచకప్ 2025 ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి విశ్వవిజేతగా నిలిచింది. ఈ చారిత్రక విజయంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. భారత జట్టు అద్భుతమైన పోరాట పటిమను ప్రదర్శించిందని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు."భారత మహిళల జట్టు ప్రపంచ ఛాంపియన్! ఇది చారిత్రక రాత్రి. మన 'ఉమెన్ ఇన్ బ్లూ' అసాధారణమైన పట్టుదల, గుండె ధైర్యంతో ప్రపంచకప్‌ను సాధించింది. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన దక్షిణాఫ్రికాపై అద్భుత విజయం సాధించారు" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.భారత విజయానికి బాటలు వేసిన కీలక క్రీడాకారిణులను లోకేశ్ ప్రత్యేకంగా అభినందించారు. "మెరుపు ఇన్నింగ్స్‌తో 87 పరుగులు చేసి జట్టుకు బలమైన పునాది వేసిన షెఫాలీ వర్మకు స్పెషల్ సెల్యూట్. అలాగే, ఒత్తిడిలో అద్భుతమైన ఆల్-రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న దీప్తి శర్మ ఛాంపియన్ అని నిరూపించుకుంది" అని ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రీడాకారిణి శ్రీ చరణిని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ చరణి పేరు గుర్తుంచుకోండి. రాబోయే రోజుల్లో ఆమె ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుంది" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయం రాబోయే తరానికి గొప్ప స్ఫూర్తినిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. "జై హింద్!" అంటూ తన పోస్టును ముగించారు.

